వృద్ధురాలికి నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ - చండూర్



చండూరు పట్టణానికి చెందిన ఏలే వజ్రమ్మ అనే ఒంటరి నిరుపేద వృద్ధురాలు పూట గడవని పరిస్థితిలో ఉందని చేనేత పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో చిలుకూరి మణి, గంజి అశోక్, చెరుపల్లి అంబరీశ్ , కలిమికొండ కిరణ్, చెరుపల్లి పృథ్వీరాజ్, కర్నాటి రవి, కోమటి రాఘవేంద్ర, మిత్రులు ముందుకు వచ్చి ఆ వృద్ధురాలికి నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, ఏలే శ్రీనివాస్, కర్నాటి శ్రీనివాసులు, చెరుపల్లి కృష్ణ, రాపోలు వెంకటేశం, సంగేపు శ్రీను,రావిరాల అశోక్ నేత, వర్కాల విజయ్ కుమార్ , చెరుపల్లి నరేష్, చెరుపల్లి వెంకన్న, ఏలే నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
సోమవారం | సెప్టెంబర్ 11, 2023 | www.navatelangana.com

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ- మునుగోడు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని కొంపెల్లి శివారులో శనివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ...యాదాద్రి భువనగిరి జిల్లా కొత్తగూడెం గ్రామానికి చెందిన మార్ల కృష్ణయ్య(44) మునుగోడు గ్రామంలో జరిగే శుభకార్యానికి శనివారం రాత్రి కుటుంబ సభ్యులతో వస్తుండగా కృష్ణయ్య ద్విచక్ర వాహనానికి లైట్ రాకపోవడంతో ముందల వెళ్తున్న ఎడ్ల అర్కను గమనించకపోవడంతో కాడి మీద ఉన్న ఇనుప గొర్రెను ఢీకొనడంతో కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలయ్యాయి గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం హైదరాబాద్కు తరలిస్తుండగా మార్గం మధ్యలో కృష్ణయ్య మృతి చెందాడు అతని భార్య అండాలు కూతురు వైష్ణవులకు తీవ్ర గాయాలయ్యాయి మృతుడి అన్న శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు దత్తుతున్నట్లు స్థానిక ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు.

చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



మిర్యాలగూడ



నల్లగొండకలెక్టరేట్



చిట్యాల

- మాజీ జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో చాకలి ఐలమ్మ 38 వర్ధంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం హనుమన్ పేట వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబాన్ని అనేక ఇబ్బందులు పెట్టిన వాటిని లెక్క చేయకుండా పేద ప్రజల కోసం ఉద్యమాలు చేశారన్నారు. ఆమె త్యాగాలు మరవలేదన్నారు. ఆమె చూపిన మార్గాన్ని నేటి యువకులు ఆచరించి ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలన్నారు. కమ్యూనిస్టు కార్యకర్తలు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేయలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. పార్టీ బలోపేతంకు పాటుపడలన్నారు. రాష్టంలో వేగంగా రాజకీయాలు మారుతున్నాయని కార్యకర్తలు ఎప్పటికప్పుడు అధ్యాయనం చేసి ప్రజలను చైతన్య పర్చలన్నారు. సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మూడవత్ రవి నాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, వరలక్ష్మి, రాగిరెడ్డి మంగా రెడ్డి, వినోద్ నాయక్, పరుశురాములు, సత్యనారాయణ రావు, రొండి శ్రీను, ఊర్మిళ, పాపా నాయక్, గోవర్ధనమ్మ, కరిమున్నిసా బేగం, పల్లా బిక్షం, పిల్లుట్ల సైదులు, దయనంద్,పతని శ్రీను, బాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. రజక సంఘం రాష్ట్ర నాయకులు నల్లగంతుల నాగభూషణం మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఊరిలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. మన కులస్తుల ఐకత్యను చాటేవిధంగా మన హక్కుల సాధన దిశగా అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు వస్కుల మట్టయ్య, ముండ్లగిరి



చండూరు

కాంతయ్య, మొండి కత్తి లింగయ్య,,, డాక్టర్ రాజు, రజక సంఘం రాష్ట్ర నాయకులు భాసాని గిరి, దుర్గయ్య, సుధాకర్, బీసీ సంఘం నాయకులు లింగయ్య, వెంకన్న, జయమ్మ ,కవిత దశరథ నాయక్, మురళి యాదవ్,కళ్యాణ్, భీమరాజు, రాజశేఖర్, నాగరాజు, శీను, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ జీవితం నేటి సమాజానికి స్ఫూర్తి దాయకమని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులకు రేముడాల పరుశురాములు అన్నారు. ఆదివారంచాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు దైద దేవయ్య, పలా బిక్షం, దైదశివ, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ కార్యాలయంలో ...

నల్గొండ కలెక్టరేట్ : జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని బిసి అభివృద్ధి కార్యాలయంలో చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ ఇతర బి.సి.సంఘాల నాయకులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని, ఆమె ఆశయాల ముందుకు తీసుకువెళ్లడానికి అందరం ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కొండూరు సత్యనారాయణ, చిలకరాజు చెన్నయ్య, ఆమంచి అంజయ్య, బీసీ సంఘం నాయకులు దుడుకు లక్ష్మీనారాయణ, మార్గం సతీష్ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ అభివృద్ధి అధికారి ఖాజా నజీమ్ అలీ అప్సర్, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : నిజాం నవాబు పాలనలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు తెలంగాణాలో తెచ్చిన దున్నేవాడికే భూమి అనే నినాదం దొరలు, భూస్వాములకు దడ పుట్టించిందని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు.చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో ఆదివారం నాడు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన ఐలమ్మ తమ పంటను తీసుకెళ్లడానికి వచ్చిన దొర మూకలను ఎదిరించిన వీరవనిత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు లడే రాములు, గ్రామ శాఖ కార్యదర్శి కోనేటి రాములు, నాయకులు రూపని ఇద్దయ్య,లోడె విష్ణుమూర్తి,రూపని హన్మయ్య మామిడి గణేష్, పాల్గొన్నారు.

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి చాకలి ఐలమ్మ పోరాటం నేటికీ ఎప్పుడైనా ఆదర్శం అని అన్నారు తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరోచితంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్న వీరమని వీరవనిత ధైరసాహసాలు స్ఫూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రైతు సంఘ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నరసింహ. ఆనగంటి వెంకటయ్య. ఆనగంటి సైదులు. నడపరాజు వెంకట్ రాములు ఐతరాజు యాదయ్య. కొండమ్మ.నరసింహ. కృష్ణయ్య. రజక సంఘం సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నాగార్జునసాగర్ లోని హిల్ కాలనీలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ..అరాచకాలకు, అణచివేతకు ఎదుఝెడ్డి పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో బీసీ లందరికీ సీఎం కేసీఆర్ సారథ్యంలోనే న్యాయం జరుగుతుందన్నారు. .ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ అనూష శరత్ రెడ్డి, జిల్లా రజక సంఘాల కన్వీనర్ పగిల్ల సైదులు, పట్టణ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ మంద రఘువీర్ బీన్నీ పట్టణ యూత్ అధ్యక్షుడు ఆవుదొడ్డి రాహుల్ యాదవ్, ఎడారి నరేష్, నియోజకవర్గం రజక సంఘం అధ్యక్షుడు, భూష రాజుల బాల ఈశ్వర్, హాలియ రజక సంఘం అధ్యక్షుడు జుపెల్లి కృష్ణ,పూరె శ్రీనివాసు, మున్సిపల్ వార్డ్ నెంబర్ మంక్త నాయక్, ఏ.ఐ.బి.ఎస్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు సపవత్ చంద్రమౌళి నాయక్, సిరికొండ మధు, ఎడారి నాగార్జున, దుపెల్లి ఇస్తారి, కుక్కంటి రామ్మోహన్ రావు, పూరె గణేష్, తదితరులు పాల్గొన్నారు.

చండూరు : గట్టుప్పల్ మండలం లోని తేరటుపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీటీసీ గోరిగే సత్తయ్య, సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కట్ట ప్రభాకర్, మండలి కృష్ణ, చండూర్ సింగిల్ విండో రెక్టర్ గిరి సత్తయ్య, రజక సంఘం నాయకులు పగిళ్ల బిక్షం, నర్సింహ, బరిగెల రవి, గోరిగే శంకర్, పబ్బు మారయ్య,తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం వీరనారి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆమె త్యాగాన్ని, పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు,రజక సంఘం నాయకులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

చిట్యాల టౌన్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరోచిత భూమిక పాత్ర పోషించిన వీరవనిత చిట్యాల (చాకలి)ఐలమ్మ దైర్య సాహసాలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం సీపీఐ(ఎం), రజక వృత్తిదారుల సంఘం, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఐలమ్మ వర్ధంతి సభలో వారు మాట్లాడారు.నిజాం రజాకార్ల అండదండలతో దొరలు,భూస్వాములు, పెత్తందార్లు పేద ప్రజల పై చేసే ఆధిపత్యం పై ఎక్కుపెట్టిన ఆయుధం ఐలమ్మ అని కొనియాడారు. అంతకుముందు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి అరూరి శ్రీను, రజక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రుద్రారపు పెద్దులు, వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ రుద్రారపు బిక్షం, మండల సిపిఎం నాయకులు నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, అక్కెనపల్లి నాగయ్య,లడే రాములు, మేడి సుగుణమ్మ,రజక సంఘం నాయకులు ఐతరాజు



మర్రిగూడ

యాదయ్య, మాజీ ఎంపీటీసీ మెంబర్ ఎద్దులపురి క్రిష్ణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు దామనూరి అశోక్, కృష్ణయ్య, లింగయ్య, శేఖర్,ఏర్పుల పరమేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

లారీ బోల్తా....తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-మిర్యాలగూడ

యాపిల్ లోడ్ లారీ బోల్తా పడిన సంఘటన మిర్యాలగూడ పట్టణ శివారులో ఏడుకోట్ల తండా వద్ద చోటు చేసుకుంది. హిమాచల్ ప్రదేశ్ నుండి యాపిల్ లోడుతో ఆర్ జె 11 జిబి 85 29 గల లారీ మైసూర్ కు వెళ్తుంది ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో నార్కెట్పల్లి అద్దంకి హైవేపై మిర్యాలగూడ పట్టణ శివారులోని ఏడుకొండ తండా వద్ద ఆవు అడ్డు రావడంతో డ్రైవర్ ఒక్కసారిగా కుడివైపున వాహనాన్ని మళ్ళించాడు. డివైడర్ను దాటుకొని ఒక్కసారిగా బోల్తా పడింది. ప్రమాదం జరిగిన సమయంలో లారీ క్యాబిన్లో ఇద్దరు ఉన్నారు. డ్రైవర్ అప్రమత్తతో ఇద్దరు ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. హైవే అధికారులు వచ్చి క్రేన్ సహాయంతో తొలగించారు. ఈ సంఘటనలో ప్రాణ, ఆస్తి నష్టం చోటుచేసుకోలేదు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





'బెదిరింపులకు భయపడేది లేదు'

నవతెలంగాణ- పెద్దవూర

అంగని వాడీ టీచర్లను ఆయాలను బెదిరిస్తే భయపడేది లేదని అనుముల ప్రాజెక్టు అంగని వాడీ(సిఐటియు)యూనియన్ అధ్యక్షులుఅంబటి మణెమ్మహెచ్చరించారు. ఆదివారం ఎద్దవూరలో ఆమె మాట్లాడుతూ మేము సమ్మెకి వెళ్లుతున్నామని ముందే మెమోరాండం ఇచ్చామని అయనా కూడా ఎవరూ స్పందించడం లేదని అన్నారు.పోషకాహారం పాడౌతుందని చెప్పే మీరు ప్రభుత్వం సమ్మె చేస్తామని చెప్పిన తర్వాత కూడా స్టాకు ఎందుకు పంపారని ప్రశ్నించారు.ప్రజాస్వామ్య పద్దతిలో మేము శాంతియుతంగా సమ్మే చేయాలనుకుంటున్నాము కానీ మీరు కేసులు పెడతామని బెదిరిస్తున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు.



వికలాంగులకు బస్‌పాస్‌లు పంపిణీ

నవతెలంగాణ-మర్రిగూడ

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి చలమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మర్రిగూడ మండలం రాంరెడ్డి పల్లి గ్రామంలో వికలాంగులకు టిఎస్ఆర్టిసి ఉచిత బస్ పాస్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కారింగు నరసింహ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నక్క కిరణ్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి మాధగోని కృష్ణయ్య,జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్, మండల యూత్ ఆర్గనైజర్ కారింగు దేవేందర్, వడ్డే పెద్ద లచ్చయ్య, అయితగోని స్వామి, పగిళ్ల మల్లేష్, లపంగి నరసింహ, లపంగి అచ్చయ్య, వడ్డే నరసింహ, తదితరులు, పాల్గొన్నారు.

సరితానరేశ్‌కు ఉపాధ్యాయుల ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ- హాలియా

తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ఆదివారం హాలియా పట్టణంలోని రెడ్డి కాలనీ లో ఇటీవల నల్లగొండ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న వర్ధమాన కవయిత్రి ఓరువాల సరితా నరేశ్ ను అనుముల మండలం లోని ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు ఘనంగా పూలమాలలతో సన్మానం చేసి ఆత్మీయంగా శాలువాలతో సత్కారం చేశారు.ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనుముల మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పాంపాటి పాండరయ్య మాట్లాడుతూ మారుమూల పల్లెలో విద్యార్థులకు వినూత్న రీతిలో పాఠాలు చెప్పటమే కాకుండా వారిలో సృజనాత్మకత శక్తిని పెంపొందిస్తూ తన అభ్యుదయ రచనల ద్వారా సమకాలీన సామాజిక అంశాలపై ప్రజలలో చైతన్యాన్ని కలిగిస్తూ బాలికల, మహిళల విద్యావికాసానికి తనదైనశైలిలో అహర్నిశలు కృషి చేస్తున్న వర్ధమాన కవయిత్రి ఓరువాల సరితా నరేశ్ ఆదర్శ ఉపాధ్యాయురాలు అని, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సరితా నరేశ్‌ను చూసి అన్ని వర్గాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఈ నాగార్జునసాగర్ నియోజకవర్గానికే గర్వకారణం అని సరితా నరేశ్ అభినందనీయురాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మందా సైదులు రావు గౌతమ్, కుంచం హరివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



పునీత్ సాగర్ అభియాన్ కార్యక్రమం

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్సిసి క్యాడేట్స్ ఆధ్వర్యంలో ఆదివారం పునీత్ సాగర్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్సిసి విద్యార్థులు చెరువులో ఉన్న వ్యర్థాలను ప్లాస్టిక్ ను తొలగించారు. అంతేకాకుండా స్థానికులతో కలిసి సహజ వనరుల ఉపయోగం, పర్యావరణ పరిరక్షించుకోవడం వంటి విషయాల పై అవగాహన కల్పించారు. చఅనంతరం ఎన్సిసి సీటిఓ జిల్లా నరసింహ మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఒకటని తెలిపారు. ప్రపంచ దేశాలను ఏకం చేసే వివిధ దేశాలన్నింటి మధ్య స్నేహం బాబా పెంపొందించడంలో కూడా ముందంజలో ఉంటుందన్నారు.

పరుగు పందెంలో ఎన్జీ కళాశాల విద్యార్థికి ప్రథమ బహుమతి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

హైదరాబాదులో ఆదివారం నిర్వహించిన హాన్స్ హైదరాబాద్ మారథాన్ పరుగు పోటీలలో పది కిలోమీటర్ల విభాగంలో జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల విద్యార్థి వి. ధనుష్ ప్రథమ బహుమతి పొంది 30 వేల రూపాయల క్యాష్ అవార్డును గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్ ఘన శ్యామ్, ఫిజికల్ డైరెక్టర్ కదారి మల్లేష్ లు అభినందించారు.



సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ -నాంపల్లి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని నాంపల్లి సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శులు వాషిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య అన్నారు. నాంపల్లి మండలంలోని పస్నూరు, మేల్లవాయి గ్రామాలలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. రాజ్యాంగ సంస్థలైన ఈ డి, సి బి సి, సిబిడి, ఎన్నికల కమిషన్, కోర్టులను తమ జేబు సంస్థలుగా వాడుకొని ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని అన్నారు.మతోన్మాద మోడీ సర్కార్ ను గద్దె దించే వరకు పోరాటాలు కొనసాగిస్తామనివారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) సభ్యులు కొమ్ము ముఖేష్, వెంకటయ్య, సైదులు, పర్వతాలు, నరసింహ, యాదమ్మ, సైదమ్మ, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ -పెద్దవూర

లారీ ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన ఆదివారం పెద్దవూర మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలం లోని కోదాడ జడ్చర్ల రహదారిలో లింగంపల్లి వద్ద గుర్తు తెలియని లారీ లింగంపల్లి కి చెందిన రామలింయ్యను(52) ఢీ కొట్టింది. లారీ తల పై వెళ్లడంతో తల నుజ్జు నుజ్జు అవడం తో అక్కడి కక్కడే మృతి చెందారు.ఈ విషయం పై పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

పట్టణాలకు దీటుగా పల్లెలు అభివృద్ధి చెందాలి

నవతెలంగాణ -మునుగోడు



పట్టణాలకు దీటుగా పల్లెల్లో అన్ని రకాల వసతులు కలిగి ఉన్నప్పుడు పల్లెలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి అన్నారు . ఆదివారం మండలంలోని కిష్టాపురం గ్రామంలో వార్డ్ మెంబర్ మునుకుంట్ల నాగమణి భూపాల్ నూతనంగా ఏర్పాటు చేసిన కిరాణం జనరల్ స్టోర్ షాప్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ కార్యక్రమంలో, కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సురిగి నరసింహ గౌడ్, గ్రామ శాఖ మునుకుంట్ల పరమేష్, వార్డ్ మెంబర్ పంతంగి రవి,తదితరులు పాల్గొన్నారు.

కనిపిస్తే.. కబ్జానే..?

నవతెలంగాణ-పెద్దవూర

- ప్రభుత్వ పాఠశాలలో పెంట దిబ్బలు గొర్లు, బర్లు
- మనఊరు- మన బడి ఇదేనా...?
- ఆక్రమణకు గురైన ప్రభుత్వ పాఠశాల
- మల్లవానికుంట తండాలో నాలుగేళ్లుగా మూతపడిన స్కూలు
- పెంట దిబ్బలు గడ్డివాములు వేసిన ఆక్రమణ దారులు

ప్రభుత్వ భూమి అయిన,పాఠశాల స్థలం అయిన, ప్రభుత్వ భవనాలను కూడా ఆక్రమణ దారులు వదలం లేదు. అయినా అధికారులు అటువైపు కన్నెత్తనా చూడడం లేదు.పెద్దవూర మండలం లోని నీమానాయక్ తండా పంచాయతీ పరిధిలోని మల్లవాని కుంట తండా గ్రామానికిచెందిన ప్రభుత్వ పాఠశాల కొందరు ఆక్రమించి మూడేండ్లు అవుతోంది. ఈ పాఠశాలను 30 ఏళ్ల క్రితం నిర్మించారు. గత నాలుగేళ్ల కింద వరకు ఇక్కడే తరగతులు నిర్వహించారు.లాక్ డౌన్ తరువాత కూడా ఇక్కడ ఒక ఉపాధ్యాయులు పని చేస్తూ పాఠశాల సజావుగా సాగింది. గత రెండేళ్లుగా చదువుకోవడానికి విద్యార్థులు రాకపోవడంతో పాఠశాల తాళాలకే పరిమితము అయింది.



దీంతోఇదేఅదునుగా చేసుకొని పాఠశాలనుఆక్రమించు కున్నారు. గ్రామానికి చెందిన కొందరు.ఒకవైపు మనఊరు మనబడికార్యక్రమంలో పాటశాలలను అభివృద్ధి పరచి ప్రతిగ్రామంలో స్కూల్ నడిచేలాసూస్తుంటే మరో వైపు గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా ఉన్న పాఠశాలలను ఆక్రమించు కుంటున్నా సంభందింత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి.పాఠశాల ప్రాంగణంలో నే మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఉంది.పాఠశాల నడవక పోవడం తో ఈ పాఠశాల స్థలం మాదేనంటూ గ్రామానికి చెందిన కొంతమంది పెంటదిబ్బలు పోసి గడ్డివాములు వేశారు.గోర్లు, బర్లు అక్కడే వుంటున్నాయి.దీంతో అక్కడ కంప చెట్లతో నిండి పోయి దుర్వాసన వెదజల్లుతుంది. మండలం లింగంపల్లి, చింత పల్లి తండ, గేమ్యానాయక్ తండ,రామన్నగూడెం, రామాన్నగూడెం తండ, ఇంకా చాలా పాఠశాలలు విద్యార్థులు లేక మూత పడ్డాయి. ఇప్పుడు మళ్ళవానికుంట తండ పాఠశాల ఆక్రమణకు గురైంది. వెంటనే విద్యాశాఖఅధికారులు స్పందించి పాఠశాలలో ఉన్న పెంట దిబ్బలు, గొర్లు,బర్లు ను తీసేసి శుభ్రం చేసి గేటు ఏర్పాటు చేసి తాళం వేస్తేనే తప్ప వేరే దారిలేదు. అలాగని వదిలేస్తే ఇంకా మూతపడ్డ పాఠశాలలు చాలా వున్నాయి. చర్యలు తీసుకోక పోతే అవన్నీ ఆక్రమణ కు గురయ్యే ప్రమాదముంది.అంతే గాక

చిన్న తండా కావడం తో పెంట దిబ్బల వాసన భరించలేక పోతున్నామని గ్రామస్తులు ఆరోపించారు సర్పంచ్ ని వివరం కోరగా వాళ్ళకీ ఎన్నిసార్లు చెప్పిన వినడం లేదని చెప్పారు. సంబంధిత అధికారులు పెంటదిబ్బలు కంప చెట్లు తొలగించి దుర్వాసన రాకుండా చూడాలని పాఠశాలలో పెంట దిబ్బలు పోసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాము ఎంఈఓ

బాలునాయక్

గత మూడేళ్ళుగా విద్యార్థులు రాక పోవడంతో స్కూల్ మూత పడింది అక్కడి టీచర్లను వేరే స్కూలుకు పంపాము ఖాళీ గావుండడం తో అక్కడ కొంత మంది దిబ్బలు గడ్డివాములు వేశారు వాటిని తొలగించి శుభ్రం చేస్తాము గత ఏడాదిటీచర్ ను పంపితే పిల్లలను ఎవరు పంపలేదు వచ్చే జూన్ నుంచి పాఠశాల టీచర్ ను కేటాయించి తెరిచే విదంగా చర్యలు తీసుకుంటాం.

'దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత'

నవతెలంగాణ-మర్రిగూడ

దైవ చింతన తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబర్, జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం మర్రిగూడ మండలం ఖుధభక్షపల్లి గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి బోనాల కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.అమ్మవారి ఆశీస్సులతో పంటలు సమృద్ధిగా పండి, ప్రజలు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధాకర్ నాయక్,ఉపసర్పంచ్ మైలారపు పార్వతమ్మ గిరీష్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు వందుల పాండు,శేఖర్,నరసింహ,వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అంజయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నాగారం

నాగారం మండలం వర్ధమానుకోట గ్రామానికి చెందిన బొజ్జ అంజయ్య (45) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం తన తో పాటు వర్ధమానుకోట ఉన్నత పాఠశాలలో 1994-1995 సంవత్సరం 10వ తరగతి చదివిన స్నేహితులు ఆదివారం ఆయన కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం 60 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు . స్నేహితుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉడుతల కొమురెల్లి, కొత్త రవీందర్ రెడ్డి, వేణు శాస్త్రి, వెంకటనారాయణ, బుర్ర సోమన్న, ఈదుల పరశురాములు, నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, సోమ వేణు, నాగయ్య రాంబాబు ,హరినాథ్ ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమ కోసం ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-తుంగతుర్తి

కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని బీఆర్ఎస్‌కేవీ నియోజకవర్గ బాధ్యులు గౌడిచర్ల సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలపరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో ఆ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్మికుల ఆత్మీయ సమావేశానికి హాజరై ప్రసంగించారు.సంక్షోభంలో ఉన్న కార్మిక రంగాన్ని సంక్షేమం వైపు నడిపిస్తున్న నాయకులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.నియోజకవర్గంలోని ఎంతోమంది డ్రైవర్లకు, భవన నిర్మాణ కార్మికులకు ఇన్సూరెన్స్ కార్డులు ఇప్పించిన ఘనత వారిదేనన్నారు.అక్టోబర్ ఒకటిన జరగబోయే కార్మిక ఆత్మీయసమావేశానికి అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మట్టపల్లి కవితాకుమార్,గ్రామ శాఖ అధ్యక్షులు మల్లెపాక రాములు, ఉపసర్పంచ్ మోదాల పరమేష్, గడ్డం సోమేశ్, కూరపాటి సోమేష్, బొంకురి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ



• విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సబ్బండవర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక ధీరవనిత చాకలి ఐలమ్మ అని రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.చాకల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆదివారం సూర్యాపేట కలెక్టరేట్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెట్టికి వ్యతిరేకంగా, బానిస సంకెళ్ల విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు, ధీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు.ఆమె పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని చెప్పారు.సమైక్య రాష్ట్రంలో విస్మరణకు గురైన ఐలమ్మను తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక సీఎం కేసీఆర్ వీరనారి ఐలమ్మ వర్ధంతి, జయంతిని అధికారికంగా నిర్వహిస్తూ సరైన గౌరవం కల్పించారన్నారు.నేడు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అనేక రంగాల్లో నంబర్ వన్‌గా నిలుస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాజేంద్రప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వీ, జెడ్పీటీసీ సంజీవనాయక్, మున్సిపల్ వైస్‌చైర్మన్ పుట్టా కిషోర్, కౌన్సిలర్ జహీర్, పలువురు రజక నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా చాకలి ఐలమ్మ ఆ రోజుల్లోనే దొరలకు, భూస్వాములకు ఎదురు తిరిగి తన పంట పొలాన్ని పంటలను రక్షించి భూమిని పొంది సబ్బండ కులాలకు పంచిపెట్టిన ఘనత చాకలి ఐలమ్మ అని ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు నాగయ్య అన్నారు. స్థానిక కుడకుడ రోడ్డులోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఐలమ్మ 38వ వర్ధంతి నిర్వహించారు. ప్రొఫెసర్ అక్కెనపల్లి పున్నయ్య, ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు గ్రహీత దామెర శ్రీనివాస్, రజక ఉద్యోగస్తుల సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తెల్లమల్ల హసేన్ సూర్యాపేట నడిబొడ్డున చాకలి ఐలమ్మ విగ్రహాన్ని నెలకొల్పాలని తీర్మానించారు.ఈ కార్యక్రమంలో చాకలి ఎస్సీ సాధన సమితి నాయకులు ఉపేందర్, లింగయ్య, భిక్షం, సైదులు, సత్యం, దేవయ్య, శ్రీను, వెంకన్న, రాములు, నాగయ్య, జీవన్ ప్రసాద్, దయారత్నం, రజనీకాంత్, రమాకాంత్, ఎకలక్ష్మి, శ్రీశైలం, పద్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల పాత్ర వెలకట్టలేనిది

తుంగతుర్తి :వీర తెలంగాణ సాయుధ రైతాంగపోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు.వీరనారి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.ఈ మేరకు తెలంగాణలో తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరవనిత, విసునూరుదొరను ధైర్యంగా ప్రతిఘటించి ప్రజలను ఉద్యమబాట పట్టించిన చైతన్య దీప్తి చాకలి ఐలమ్మ అన్నారు.భారతదేశానికి పరపీడన పాలన నుంచి విముక్తి కోసం సాగిన స్వాతంత్ర్య పోరాటం,



నిజాంపాలనలో రజాకార్ల బాధలను అంతమొందించేందుకు సాగిన మహోజ్వాల వీర తెలంగాణ సాయుధ పోరాటం కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఐలమ్మ జీవితం అంతా పోరాటమే, దున్నేవాడికే భూమి అన్న ఎజెండా మీద కుల మత ప్రాంతీయ భేదాలకు అతీతంగా పోరాటం సాగించింది కమ్యూనిస్టులేనన్నారు.ఈనెల 10 నుండి 17వ తేదీ వరకు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు నిర్వహించాలని పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు.అనంతరం స్టడీ సెంటర్‌పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి, పల్లా సుదర్శన్, ఓరుగంటి అంతయ్య,గుమ్మడవెల్లి ఉప్పలయ్య, బోనాల వెంకన్న ,జాజుగళ్ళ ముత్తయ్య, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట: తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.స్థానిక మల్లు వెంకట నర్సింహారెడ్డిభవన్‌లో సీపీఐ(ఎం), ఐద్వా జిల్లా జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోటగోపి,జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, జిల్లపల్లి నర్సింహారావు, వీరబోయిన రవి, చిన్నపంగ నర్సయ్య, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : సూర్యాపేటజిల్లా కలెక్టర్ కార్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని హుజూర్‌నగర్ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ కోరారు. మండలపరిధిలోని బురుగడ్డ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గూడెపు వినోద్, గూడెపు పిచ్చయ్య, గూడెపు వెంకటనారాయణ, వార్డుసభ్యులు అలీ, బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి. సాంబశివగౌడ్, గూడెపు గురవయ్య, సాంబశివరావు, వీరస్వామి పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: తెలంగాణ సాయుధ పోరాట యోధుల ఆశయాలు కొనసాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. భూమి కొరకు, భుక్తి కొరకు వెట్టి చాకిరీ విముక్తి కొరకు జరిగిన రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ఆదివారం మండలంలోని అమరవీరుల స్థూపాలకు నివాళులర్పించి, ఆనాటి పోరాట యోధులను సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని అనంతారంలో మామిడి సోమయ్య, చిననర్సిరెడ్డి, మామిడివెంకయ్య, పొట్లపహాడ్‌లో బడే సాహెబ్, అన్నారంలో ధనియాకుల గురవయ్య, చౌర్యాల సైదయ్య, నారాయణగూడెంలో మౌలాలి, దోసపహాడ్ లో చెన్నూ పాపిరెడ్డి, అనాజీపురం ఆదిరెడ్డి కృష్ణారెడ్డి, మట్టపల్లి పాపయ్య, లక్కపాక ఎల్లయ్య, అనాజీపురంలో లక్కపాక పాపమ్మ, స్థూపాలకు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సాయుధ పోరాటంలో 4 వేల మంది అమర వీరులు ప్రాణాలు అర్పించాని, 10 లక్షల ఎకరాలు భూములు పంచిన చరిత్ర ఉందన్నారు. సాయుధ పోరాటానికి కుల, మతం రంగు పూసి హిందూ ముస్లింల పోరాటంగా చిత్రించే పనిని బిజెపి చేస్తుందన్నారు. అనంతరం మండలంలోని అనంతారం గ్రామం నుండి బయలు దేరిన బైక్ ర్యాలీని నెమ్మాది జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం రాములు, జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, యాతాకుల వెంకన్న, మడ్డి అంజిబాబు, గుంజా వెంకటేశ్వర్లు, నెమ్మాది లక్ష్మీ, లింగయ్య, గుర్రం ఆదివయ్య, కొండమీద రాములు, పీరయ్య, సోమయ్య, కొండమీద రాములు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం బాగుండాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

నవతెలంగాణ-అనంతగిరి



రాష్ట్రం బాగుపడాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ బాబునాయక్ అన్నారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.స్వాతంత్ర్యం వచ్చి నాటినుండి నేటి వరకు ఎస్సీ, ఎస్టీలకు పార్టీ అండగా నిలిచిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందని కొనియాడారు.కాంగ్రెస్ హయాంలో ఇందిరాగాంధీ,సోనియాగాంధీ,రాజీవ్‌గాంధీ నాయకత్వంలో ఎస్సీ, ఎస్టీలకు దేశంలోనే గుర్తింపు ఇచ్చామన్నారు.దేశంలో అణగారిన వర్గాలైన ఎస్సీ,ఎస్టీలకు అగ్రవర్ణాల నుండి వేధింపులు లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలకు చట్టపరమైన షెడ్యూలు అమలు చేయడంతో అన్ని రాష్ట్రాలలో అన్ని వర్గాలకు దీటుగా జీవిస్తున్నారంటే అది కాంగ్రెస్ చలవేనన్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం నీ వర్గాలవారు తమ శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు.



ముత్యాలమ్మ జాతరలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ముత్యాలమ్మ జాతరలో స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందన్నారు. రైతులకు రైతుబంధు, బీసీలకు బీసీబంధు, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, దళితబంధు, రైతు రుణమాఫీ, ఇంటింటికి మంచినీరు, రోడ్ల నిర్మాణాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజలను అన్ని రకాలుగా ఆదుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లు,హరిబాబు, కౌన్సిలర్లు ఓరుగంటి నాగేశ్వర్‌రావు, ములకలపల్లి రాంబాబు పాల్గొన్నారు.



ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయమని వార్డు కౌన్సిలర్ కోటమధు అన్నారు.ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో రెండవ రౌండ్ ఏ క్యాటగిరిలో ఎంబీబీఎస్ సీటు సాధించిన పిడమర్తి రంజిత్‌ని వార్డు ముఖ్యులు వార్డు కౌన్సిలర్ కోట మధు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు కీతరామయ్య, బరపటి కోటేశ్వరావు,ఈద నాగిరెడ్డి, గుండు శ్రీనివాస్, పిల్లుట్ల కృష్ణ, చిత్తలూరి రాజారాం, షేక్ ఇస్మాయిల్, షేక్‌జాకీర్, బొడ్డుపల్లి శ్రీను,శేఖర్‌రెడ్డి, శ్రీరామ్, రవి, గౌతమ్,రాచకొండ సత్యం, వంశీ, నాని, విజయ్, కర్నాకర్, తరుణ్‌రెడ్డి, ఉపేందర్, రంగయ్య, రాము, జొన్నలగడ్డ శ్రీకాంత్, చల్ల ప్రకాష్, దీపక్,సాయి,జానీ, బన్నీ, పిడమర్తి గాంధీ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ చైర్‌పర్సన్‌కు సన్మానం

హుజూర్‌నగర్:పట్టణంలోనే మొదటి ముత్యాలమ్మ జాతర సందర్భంగా ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి దంపతులను ముత్యాలమ్మ ఆలయానికి వచ్చి దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ముత్యాలమ్మ జాతర కమిటీ ఆ దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముత్యాలమ్మ జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా పరిసరాలనిన పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఈ ప్రాంతంలో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేపట్టి అభివృద్ధి చేశామన్నారు.ఇక్కడ చెరువును ట్యాంక్‌బండ్‌గా మార్చడానికి తన వంతు కృషి చేశామన్నారు.పురాతన కాలం నుండి జరిగే ఈ జాతరకు రాష్ట్రంలోనే ఒక ప్రత్యేకత ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ కమిటీ బాధ్యులు గుండా రమేశ్, మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ ములకలపల్లి రాం గోపి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

ఆత్మకూరుఎస్ :ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఈనెల 22 వరకు రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన రిలే నిరాహార దీక్ష సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఈనెల 18 నుంచి జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకులతో పాటు ప్రతిపక్షాలు కూడా ఎస్సీ వర్గీకరణ కోసం పాలకులపై ఒత్తిడి తీసుకురావాలన్నారు.ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్, మండల ప్రధాన కార్యదర్శి తిప్పర్తి,గంగరాజు మాదిగ, అధికార ప్రతినిధి మిర్యాల, చిన్నిమాదిగ మలకలపల్లి,పవన్ మాదిగ బొడ్డు ,నవీన్ మాదిగ ములకలపల్లి,రవీంద్రమాదిగ, బొడ్డునాగార్జున మాదిగ,లింగయ్యమాదిగ, బొడ్డు సందీప్‌మాదిగ, ములకలపల్లినరేష్ మాదిగ,యాతాకుల హుస్సేన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మీ పథకం పేదలకు వరం



• గృహలక్ష్మీ నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు అందిస్తున్న వరం గృహలక్ష్మి పథకమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు.గృహలక్ష్మి లబ్దిదారుల నూతన గృహలక్ష్మీ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన మంత్రి మంజూరుపత్రాలు పంపిణీ చేశారు.ఆదివారం చివ్వెంల మండలంలోని మున్యానాయక్‌తండాలో గృహ లక్ష్మీ ద్వారా మంజూరైన నూతన ఇళ్లకు మంత్రి శంకుస్థాపన చేశారు.అనంతరం గృహలక్ష్మి లబ్దిదారులకు పండుగ వాతావరణంలో మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ పేదల సొంతింటి కలనెరవేర్చిన మహాను భావుడు,ఆత్మబంధువు సీఎం కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఇళ్లు లేని వారు ఉండకూడదనేది కేసీఆర్ ఆకాంక్ష అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహలక్ష్మి వర్తింపజేస్తా మన్నారు.ముఖ్యమంత్రి మానస పుత్రిక గృహలక్ష్మి పథకమని పేర్కొన్నారు.గృహలక్ష్మి పథకం నిరంతరం ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వైవీ,ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్, జెడ్పీటీసీ సంజీవ్‌నాయక్, మండలఅధ్యక్షులు జూలకంటి జీవన్ రెడ్డి ,రౌతునర్సింహారావు, సింగిల్ విండో చైర్మెన్ సుధీర్‌రావు, తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ లక్ష్మీ, సర్పంచులు జూలకంటి సుధాకర్‌రెడ్డి, బికారునాయక్, ఎంపీటీసీ సుశీలసాగర్‌నాయక్, ఉపసర్పంచ్ వెంకన్న,భూక్యా నాగునాయక్,అనిల్, రావిచెట్టు సత్యం,గోవిందరెడ్డి,బాలాజీ , మనోజ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో పేదలకు చీరలు పంపిణీ



నవతెలంగాణ-మునగాల

వాసవి క్లబ్ జాతీయ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి సద్భావన పర్యాటన సందర్భంగా ఆదివారం మునగాల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో మరి న్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాల ని సూచించారు. అనంతరం సిమెంట్ బెంచీలు,స్వాగత బోర్డులు, గోసేవాలయంలో పూజలు, వృద్ధాశ్రమాల్లో చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ వంగవేటి వెంకటగురుమూర్తి, పి.శ్రీనివాస్, జిల్లా ఫస్ట్ లేడీ వంగవేటి లక్ష్మీ, జిల్లా సెక్రెటరీ వీరెల్లి సతీష్‌కుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పోలిశెట్టి నవీన్,జిల్లా ట్రెజరర్ వాస శ్రీనివాస్,రీజినల్ చైర్మెన్ వంగవేటి లోకేష్, మండల క్లబ్ అధ్యక్షులు,కాపర్తి మణికంఠ కుమార్,తోట రమాదేవి,అర్వపల్లి పద్మ, కార్యదర్శి చక్కకిషోర్, దేవరశెట్టి శ్వేత, కోశాధికారి అర్వపల్లి రామారావు, పాల్గొన్నారు.

మట్టి గణేశుడి విగ్రహాలను ప్రోత్సహించాలి

• రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



నవరాత్రి ఉత్సవాల్లో గణేశుడి మట్టి విగ్రహాలనే వాడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం ఐడీఓసీలోని మంత్రి చాంబర్‌లో భానుపురి గణేష్ ఉత్సవ కమిటీతో గణేష్ పండుగ సన్నాహక సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 18న వినాయక చవితి పండుగ, 27న విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ఉన్నందున ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఉత్సవ కమిటీకి మంత్రి తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనరంగులతో తయారుచేసిన విగ్రహాలకు బదులుగా మట్టితో చేసిన గణేష్ విగ్రహాలు ప్రతిష్టించాలని మంత్రి కమిటీని కోరారు. పర్యావరణంలో భాగంగా కెనడాలో ఒక మనిషికి 3,500 చెట్లు ఉంటాయని, అలాగే అమెరికాలో ప్రతి ఇంటిలో 33 శాతం గార్డెనింగ్ చేసి ఉండాలని అలా అయితేనే ఇంటి అనుమతులు ఇస్తారని మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి కొత్త చట్టాలను ఏర్పాటు చేసిందని దీనివలన రాష్ట్రంలో ఏడు శాతం గ్రీనరీ అభివృద్ధి జరిగిందని, ఈ విషయంలో చైనా కంటే తెలంగాణ రాష్ట్రమే ముందంజలో ఉన్నామని మంత్రి తెలిపారు. పర్యావరణ మన వంతు బాధ్యతగా మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని, మట్టి విగ్రహాలను వార్డుకు రెండు నుండి మూడు విగ్రహాలు, ప్రతి ఇంటికి పూజ కొరకు చిన్న మట్టి విగ్రహాలు అందించే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాజేంద్రప్రసాద్, డిఎస్పీ నాగభూషణం ,ఆర్డిఓ వీర బ్రహ్మచారి ,మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బైరు వెంకన్న, సకిలం రాజేశ్వరరావు ,రుక్మారావు, పర్వతం శ్రీధర్, రామిశెట్టి నవీన్, అయుఖాన్, బూర బాల సైదులు గౌడ్, శ్రీనివాస యాదవ్, రవీందర్ రెడ్డి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

వనితాక్లబ్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు

నవతెలంగాణ-గరిడేపల్లి



మండల పరిధిలోని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ఆదివారం గరిడేపల్లిలోని యంపీటీసీ శ్రీమతి కడియం స్వప్న వెంకట్‌రెడ్డి వనితా క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన సామూహిక సీమంతాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తల్లిబిడ్డ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది. అనేక పథకాల ద్వారా , కార్యక్రమాల ద్వారా, మాత శిశు మరణాల రేటు గణనీయంగా తగ్గిందన్నారు. ఈసందర్భంగా ప్రసవించిన తర్వాత తల్లిని బిడ్డను క్షేమంగా అంబులెన్స్‌లో ఇంటి వద్ద దిగబెడుతుంది. అదేవిధంగా కేంద్రాల ద్వారా పౌష్టికాహార కిట్స్,గర్భిణులకు నెలవారి ఆరోగ్య నమోదును చేపట్టారు.అనంతరం వనితాక్లబ్ వారికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని రూపొందించిన గరిడేపల్లి యంపీటీసీ కడియం స్వప్న వెంకట్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వనితాక్లబ్ అధ్యక్షురాలు శ్రీరంగం కవిత,సెక్రెటరీ కందిబండ రమాదేవి, కోశాధికారి పోలిశెట్టి రాధిక, శ్రీరంగం రత్నాకర్, శివాలయం గరిడేపల్లిలో శ్రీరంగం రత్నాకర్, కందిబండ కృష్ణమూర్తి, పోలిశెట్టి శ్రీనివాస్‌రావు, పోలిశెట్టి రాధిక, ప్రకాశం, వరప్రసాద్, గ్రామసర్పంచ్ త్రిపురం సీతరామిరెడ్డి, పెండెం వీరయ్య శ్రీహరి పాల్గొన్నారు.

ధనియాకుల లక్ష్మమ్మకు దశదినకర్మలో పలువురు ప్రముఖులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని నాగులపాటి అన్నారం గ్రామ మాజీ సర్పంచ్ స్వాతంత్ర్యసమరయోధురాలు ధనియాకుల లక్ష్మమ్మ దశదిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు వేర్వేరుగా పాల్గొని లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.వారి కుటుంబాన్ని పరామర్శించారు. దశదిన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరియుగంధర్, కాంగ్రెస్ నాయకులు బచ్చుపల్లి నాగేశ్వరరావు, యాట ఉపేందర్, బీఆర్ఎస్ రైసస మండల అధ్యక్షులు గుర్రంఅమృతారెడ్డి, కొండమీది గోవిందరావు, కీర్తి వెంకట్రావుగౌడ్, రామకృష్ణ, మిరియాల సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై గ్రామస్తులకు అవగాహన



నవతెలంగాణ-పెన్‌పహాడ్

చిరుధాన్యాలపై మండలపరిధిలోని దూపహాడ్ గ్రామంలో కేవీకే గడ్డిపల్లిలో శిక్షణ పొందుతున్న సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థినిలు ఆదివారం ప్రజలకు అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా చిరు ధాన్యాల పోషక విలువలను, ఆరోగ్యానికి ఎంతో మంచివని తెలిపారు.రోజూ కొత్త, కొత్త వంటకాల రూపంలో తయారు చేసి పిల్లలకు పెట్టొచ్చన్నారు.పిల్లలు కూడా ఆనందంగా తింటారని తెలిపారు. ఇందులో భాగంగా రాగి కొబ్బరిలడ్డు, రాగి చేకొడిలు, జొన్న మురుకులు, జోన్న చెకొడిలు శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు దీపిక రెడ్డి, శివాని, భాగ్యశ్రీ, శార్వాణి, పుష్ప, దివ్య వైష్ణవి, మానాగ్స, శ్వేత గ్రామప్రజలు ఆర్తి శ్రీనివాస్, విజయలక్ష్మి, రామినేని రేణుక, ఆర్తి పుష్పమ్మ, పుష్పమ, పద్మ, కవిత, రవీందర్, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందరికీ వర్తింపజేయాలి



నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు, గృహలక్ష్మి,డబల్ బెడ్ రూమ్, పథకాలను . పేదలకు అందరికి వర్తింపజేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు దేశోజు మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలు మొత్తం బిఆర్ఎస్ కార్యకర్తలకు వర్తింపజేసే విధానాన్ని మార్చుకొని గ్రామంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాలకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ , రాష్ట్ర ప్రభుత్వ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 13న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా లో దళితులు, బీసీలు, మైనార్టీలు, పేదలు, అందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ డివిజన్ నాయకులు బోలగని రమేష్,గడ్డం శ్రీను, జటంగి సౌనయ్య, పంతం శ్రీను, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధితో ఎదగాలి

చివ్వెంల : నేటి యువత స్వయం ఉపాధితో ఎదగాలని బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు, వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్‌రెడ్డి, మన్నా చర్చ్ పాస్టర్ సామ్యేల్ అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో లక్ష్మి కిరాణం, జనరల్ స్టోర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువత, ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా, వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సురేష్, సునీత, లక్ష్మణ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చంద్రయ్యకు ఘననివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య సోదరుడు, పిల్లలమర్రి చంద్రయ్య అనారోగ్యంతో ఆదివారం మృతిచెందగా టీపీసీసీ రాష్ట్ర బీర్ల. ఐలయ్య,జనగామ. ఉపేందర్‌రెడ్డిలు, మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, మండల అధ్యక్షుడు, కొండరాజు. వెంకటరాజు, గాజుల. దశరథ, జనగాం. శ్రీపాల్ రెడ్డి,జి.యాదగిరి,గాజుల గణేష్, మహమ్మద్. మస్తాన్, బరిపటి. నరేష్ పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో ఘనంగా బోనాలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండపలరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో, ఆటపాటలతో, శివసత్తుల విన్యాసాలతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామ దేవతలకు నైవేధ్యం సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, యువతులు పాల్గొన్నారు.



పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ సాయుధ పోరాటయోధారాలు చాకలి ఐలమ్మ స్పూర్తి, పలువురికి ఆదర్శనీయమని ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే, గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలో ఆదివారం, చాకలి.ఐలమ్మ 32వ వర్ధంతి పురస్కరించుకొని ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే సునీత పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాం రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా పోరుబాట పట్టిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, బీఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాస్, జిల్లా ఆర్టీఏ మెంబర్ పంతంకృష్ణ, కృష్ణ, మార్కెట్ డైరెక్టర్ పత్తి.వెంకటేష్, కార్డ్ కౌన్సిలర్ బేతి.రాములు, ఆలేటి.అనిల్, సంపత్, బాలకిషన్, అరుణ, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బాపూజీ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా విగ్రహాలకు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బాపూజీ రజక సంఘం అధ్యక్షులు మామిడాల సోమయ్య,ఎంపీపీ గంధమల్ల అశోక్, రాజయ్య, కిష్టయ్య, నర్సింహులు, భాస్కర్, బాల మల్లేష్, అంజయ్య భిక్షపతి,భాను పాల్గొన్నారు.

వలిగొండరూరల్: మండలంలోని వివిధ గ్రామాలలో వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పలువురు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మీసాల శేఖర్, సిర్పంగి స్వామి, ఎలిమినేటి సత్యనారాయణ,కంకల కిష్టయ్య,యాదగిరి, ప్రవీణ్ కుమార్, మీసాల కృష్ణ, గంధ మల్ల శ్రీనివాసు, ఐతరాజు రాజు అశోకు,గంధ మల్ల చిన్న ముత్యాలు, పోతరాజు జగదీష్,స్వామి, గంధమల సత్తయ్య,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: మండలంలోని మర్యాల గ్రామంలో ఆదివారం బస్టాండ్ దగ్గర తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు తుముకుంట గణేష్, మధు, కేశనగులు, రాములక్ష్మణ్, భాస్కర్,అనిల్, సంజు, రాము పాల్గొన్నారు.

వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన చాకలిఐలమ్మ



ఆలేరులో...

కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

భువనగిరిరూరల్ :భూమి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాటస్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన సాయిధ పోరాటయోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ అని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలేసి నివాళులర్పించారు.

ప్రాణాలను కూడా లెక్కచేయకుండా తెలంగాణసాయుధ పోరాటంలో వీరనారి ఐలమ్మ చూపిన తెగువ, ధైర్యసాహసాలు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు ఏశాలఅశోక్, కడారి వెంకటేష్, పద్మ పాల్గొన్నారు.

రామన్నపేట : సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు.మండలకేంద్రంలోని సుభాష్‌సెంటర్‌లో రజక సంఘం మండల అధ్యక్షులు కొండూరు శంకర్ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక రైల్వే స్టేషన్ లో పలు రైళ్లు ఆగడం లేదని, కరోనాకు ముందు ఆరు రైలు ఆగేవని ఇప్పుడు ఆగడం లేదని ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని బడుగుల లింగయ్య యాదవ్ దృష్టికి స్థానికులు తీసుకురాగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పలు రైలు ఆగేలా చర్యలు తీసుకుంటామని ఆయన సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, నాయకులు బందెల రాములు, బద్దుల రమేష్, ఆవుల నరేందర్, నోముల శంకర్, బొలుగుల కృష్ణ, ఆవుల శ్రీధర్, మామిళ్ల అశోక్, ఉడతల శ్రీనివాస్, బాలగోని గణేష్, జడల శాంతి, వంగాల సంపత్, ఎండి నాసర్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండాల : వీరనారి చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు,స్థానిక ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువతీ,యువకులు ప్రజా ఉద్యమాల్లోకి రావాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు కోరారు. మండల కేంద్రంలోని గ్రంథాలయంలో చిట్యాల ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి షర్ఫోద్దీన్, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ,చిందం ప్రకాష్,పల్లెర్ల యాదగిరి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ సీపీఐ(ఎం) మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా చాకలి అయిలమ్మ 38వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయిలమ్మ చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక బస్టాండ్ సమీపంలోని అయిలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, నాయకులు ఆకుల ధర్మయ్య, తడక మోహన్, చింతకింది పాండు, ఎమ్‌డి.ఖయ్యుమ్‌పాషా, ఎర్ర ఊషయ్య, దేప రాజు, ఎస్‌కె.మదార్, బోయ యాదయ్య, చప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, నెల్లికంటి నర్సింహా, ఉష్కాగుల వెంకటేశ్‌గౌడ్, గుణమోని అయిలయ్య దాసరి ప్రకాశ్, ఎమ్‌డి.ఖాసీమ్, జి.మహేశ్, లింగస్వామి పాల్గొన్నారు.



భువనగిరిలో..

మట్టివిగ్రహాలతో వినాయకచవితి పండుగను జరుపుకోవాలి

- కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

పర్యావరణహితమైన మట్టి విగ్రహాలతో వినాయక చవితి పండుగ జరుపుకోవాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసే విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయని, మట్టితో చేసిన గణపతి విగ్రహాలను వాడడం వల్ల పర్యావరణహితంగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర హైకోర్టు, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కూడా గణేష్ చతుర్థి పండుగకు మట్టి వినాయక విగ్రహాలను వాడాలని సూచించారు.అందులో భాగంగా జిల్లాల్లో మట్టిగణపతి విగ్రహాల వాడకం కోసం పలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలలో ఉన్న విద్యార్థులకు "ఈకో ఫ్రెండ్లీ క్విజ్ (గణేష్‌ఫెస్టివల్)పోటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.విద్యాసంస్థలుతమవిద్యార్థులను ఈ పోటీలోపాల్గొనేలలాచేయాలనితెలిపారు. ఈ పోటీలో పాల్గొనుటకు http:// tspcbquiz. glensserver.com/#/survey-registration అనే లింకు ద్వారా విద్యార్థుల యొక్క పేరు, ఈమెయిల్, ఫోన్‌నెంబరు, జిల్లావిద్యార్థి కేటగిరీగా సెలెక్ట్ చేసుకుని రిజిస్టర్ అయితే ఇచ్చిన ఫోన్‌నెంబరుకు ఒక ఓటీపీ వస్తుందన్నారు.ఆ ఓటీపీ ఎంటర్ చేయడం ద్వారా ఈ క్విజ్లో పాల్గొనవచ్చని, క్విజ్ లో పాల్గొన్న విద్యార్థులకు రిజిస్టర్ చేసుకున్న ఈ మెయిల్ కు సర్టిఫికెట్ వస్తుందని తెలిపారు. ఈ క్విజ్ పోటీలో మంచి ప్రతిభ చూపిన విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ. 0,000, రెండవ బహుమతిగా రూ.5,000, మూడో బహుమతిగా రూ.3000 బహు మతులు పొందే అవకాశం ఉన్నదని తెలిపారు. విద్యార్థులందరూ ఈ పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొని బహుమతులు పొందే అవకాశంతో పాటు మట్టి గణపతి విగ్రహాల వాడకం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని సూచించారు. మట్టి గణపతి విగ్రహాలను వాడే మండపాల యొక్క ఫోటోలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వెబ్సైట్లో అప్లోడ్ చేసి పోటీల్లో పాల్గొనవచ్చని, జిల్లాల వారీగా గల ఉత్తమ మట్టి గణపతి యొక్క మండపానికి రూ.10వేల బహుమతి వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

ప్రభుత్వ విప్ సునీత మండల పర్యటన

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని కాజీపేట చౌరస్తా నుండి జలాల్‌పూర్ ఎర్రగుంట వరకు రూ.1.02కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన,తిమ్మాపూర్ ప్రైమరీ స్కూల్ నుండి కర్మపట్ల బార్డర్ వరకు ఐదు కోట్ల యాభై ఐదు లక్షల రూపాయలు,గుడి నుండి బోటి మీది తండ మీదిగా లక్ష్మాపూర్ రోడ్డు వరకు రెండు కోట్ల ఒక లక్ష రూపాయలు రోడ్ల శంకుస్థాపన సోమవారం ఉంటుందని ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు.అనంతరం కార్యకర్తలు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కక్కిరేణిలో సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని కక్కిరేణి గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడిత ప్రజల కోసం, భూమి కోసం, భుక్తి కోసం, పెత్తందారీ వ్యవస్థను పారదోలి వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలనకై ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీలు కన్నెబోయిన జ్యోతి, సర్పంచ్ పిట్టె కృష్ణారెడ్డి, ఎంపీటీసీ వేమవరం సుధీర్‌బాబు, బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి పోషబోయిన మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షుడు గుండు రమేష్, నాయకులు గుండాల మల్లేశం, కన్నెబోయిన వెంకటేష్, ఆవుల నరేందర్, ముద్రబోయిన శ్రీశైలం, ఆవుల శ్రీధర్, బాసానిస్వామి, నలా సత్యనారాయణ, బాసాని సత్యనారాయణ, భాషబోయిన భిక్షం, కిన్నెర మహేష్, మేడబోయిన సత్యనారాయణ, చిల్లసురేష్, సింగారంనవీన్, నడిగోటి రమేష్, నడిగోటి స్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

హార్ట్ జోడో బూత్ జోడో డోర్ టు డోర్ కాంపెనింగ్‌లో భాగంగా యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎండి అవేస్ చిస్తి ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా యోజన కాంగ్రెస్ ఇన్‌చార్జి రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి యనగండ్ల సుధాకర్ గారు భువనగిరి అసెంబ్లీ ఉపాధ్యక్షులు కొల్లూరు రాజు, ఉపేందర్ పాల్గొన్నారు.

బంగారు అభరణాలు అపహరణ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పోచంపల్లి గ్రామానికి చెందిన మద్ది సుదర్శన్ ండ్డి ఆదివారం.మధ్యాహ్నం 12:00 గంటలకు తన కుటుంబసభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి చిమిర్యాల గ్రామంలోని తన బావ పన్నాల కృష్ణారెడ్డి ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి ప్రయాణమై 17:40 గంటలకు ఇంటికి వచ్చి చూడగా తలుపు తాళం పగులగొట్టి ఉండడం గమనించారు. వెంటనే ఇంట్లోకి ప్రవేశించి అల్మీరాలో చూడగా, 7 తులాల బంగారు పెద్ద సైజు నెక్లెస్, 3 జతల చెవిపోగులు సుమారు 1.5 తులాల బంగారం, 2 జతల వెండి పాదరక్షలు25 తులాలు, నికర నగదు రూ.40,000కనిపించలేదు. గుర్తుతెలియని నిందితులు పై ఆభరణాలను చోరీకి పాల్పడ్డారని పోచంపల్లి పట్టణానికి చెందిన పోతగల్ల పాపమ్మ హెూటల్లో పని ముగించుకొని తిరిగిఇంటికి వస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు మెడలో ఉన్న మూడు తులాల పుస్తెలతాడు లాకెళ్లారు.పోలీసులుకేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్ మండల ప్రధానకార్యదర్శిగా బానోత్ బిచ్చునాయక్



నవతెలంగాణ-తుర్కపల్లి

కాంగ్రెస్ మండలప్రధాన కార్యదర్శిగా బానోత్ బిచ్చునాయక్‌ను ఆదివారం ఆ పార్టీ మండలఅధ్యక్షులు బోరెడ్డి జ్యోతిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అలరు నియోజకవర్గం లో పార్టీ జెండా ఎగురుతుందన్నారు.తనపై నమ్మకంతో ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చెప్పినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

కరపత్రం విడుదల

నవతెలంగాణ-వలిగొండ రూరల్

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్‌పి ఆర్ డి గొల్నేపల్లి, నాగారం గ్రామాలలో ఆదివారం చౌటుప్పల్ రెవెన్యూ స్థాయి సదస్సును జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్,వలిగొండ మండల అధ్యక్షులు ఎర్ర బజార్, మండల ప్రధాన కార్యదర్శి స్వామి, గంగాపురం కృష్ణయ్య, సత్తయ్య, కర్నాటి మచ్చ రాణి, గోర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

నవతెలంగాణ-బీబీనగర్

భువనగిరి నియోజకవర్గంలోని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పచ్చిమట్ల శివరాజు అన్నారు ఆదివారంనాడు మండలంలోని రహీంఖాన్ కూడా గ్రామంలో పార్టీ సీనియర్ నాయకుడు మంచాల కోటేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.కాగా శివరాజ్‌గౌడ్ స్థానిక నాయకులతో కలిసి కోటేష్ కుటుంబసభ్యులను కలిసి ఓదార్చారు.అధైర్యపడొద్దని తాను అండగా ఉంటానని కుటుంబసభ్యులకు తెలిపారు.తనవంతుగా రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల శ్రీనివాస్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు మక్తలా శ్రీనివాస్‌గౌడ్, నాయకులు రావురాజు, ఎల్లేష్ పాల్గొన్నారు.

రాజపేట ఏకాదశి నగరసంకీర్తన

నవతెలంగాణ-రాజపేట

రాజపేటకు చెందిన దాత మంచాల భద్రయ్య కవిత పుణ్య దంపతులు కుటుంబ సభ్యుల దాతృత్వంతో మూలమూర్తులకు పూలమాలలు అలంకరణ చేసిన అనంతరం ఆదివారం శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం ఏకనామంతో ఏకాదశి విశేషమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేటలో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు చలివేదుల వెంకటరామకృష్ణ ప్రసాద్‌శర్మ, బల్ల దామోదర్, మంచాల భద్రయ్య, అంగన్‌వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, కూనూరు భిక్షపతి, బెజుగం నాగభూషణం, బెజుగం శ్రీనివాసులు, పెద్ది సంతోష్‌కుమార్, బుడుమ సత్యనారాయణ, నాల్లశేఖర్, పొన్నసంతోష్, అడేపుశేఖర్, కుమావత్ నిహారిక, డాక్టర్ చిన్నం చంద్రశేఖర్, సోమసాని చంద్రం, ఎక్కలదేవి సోమరాజు, సాకేత్‌భార్గవ, వినయ్, నర్సింహులు, చలివేదుల శ్రీహర్ష ఉప్పల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్‌తోపాటు మండల అభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. వార్డులోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 20 వార్డులను అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు. వార్డులో నెలకొన్న అన్ని సమస్యలు పరిష్కరించేందుకు ఎంతో కృషిచేస్తున్నానని తెలిపారు. సబ్బండ వర్గాల అభివృద్ధే కేసీఆర్ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, కౌన్సిలర్ ఎమ్‌డి. బాబాషరీఫ్, నాయకులు ఎమ్‌డి.బడేబాయి, బొడిగె బాలకృష్ణగౌడ్, ఎమ్‌డి.ఖలీల్, కానుగు శేఖర్, వీరమల్ల యాదయ్యగౌడ్ పాల్గొన్నారు.

వడపర్తి యాదవ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం మండల కమిటీని మండల అధ్యక్షులు చుక్కల శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు.గ్రామ శాఖ అధ్యక్షులుగా మేడబోయిన ఆంజనేయులు యాదవ్, ఉపాధ్యక్షులుగా మేడబోయిన వెంకటేష్ యాదవ్, నర్సింహాయాదవ్, ప్రధానకార్యదర్శిగా మారబోయిన జంగయ్య యాదవ్, కోశాధికారిగా బొబ్బిలి జగత్ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా మారబోయిన వెంకటేష్‌యాదవ్, యువజన అధ్యక్షులుగా మేడబోయిన శివయాదవ్, ఉపాధ్యక్షులుగా మేడబోయిన తరుణ్‌యాదవ్, కుక్కుట్ల నరేష్ యాదవ్, ప్రధానకార్యదర్శిగా మెడబోయిన శ్రీశైలం, కోశాధికారిగా మేడబోయిన శ్రీకాంత్‌ను ఎన్నుకున్నారు.

తిమ్మాపురంలో బోనాల పండుగ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని బీఎన్ తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం పోచమ్మ ,ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.భువనగిరి మాజీ సింగిల్విండో చైర్మెన్ ఎడ్లసత్తిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఉడుత శారదా ఆంజనేయులు, ఉపసర్పంచ్ ఎడ్ల సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దొంకేన ప్రభాకర్‌గౌడ్,మొరనర్సిరెడ్డి, పాలసంఘం మాజీ చైర్మెన్ మోర రాంరెడ్డి,వార్డు మాజీ హైస్కూల్ చైర్మెన్ ఎడ్ల లింగారెడ్డి,సభ్యులు వళ్ళందస్ పరమేష్ పాల్గొన్నారు.

ఉపాధిమార్గాలతో ఆర్థికస్వాలంబన సాధించా

నవతెలంగాణ-రామన్నపేట



ఉపాధి మార్గాలను ఎన్నుకొని కష్టపడి పని చేస్తూ ఆర్థికపరిపుష్టి సాధించాలని ప్రముఖ పారిశ్రామికవేత్త కూనూరు సాయికుమార్‌గౌడ్ సూచించారు.ఆదివారం మండలకేంద్రంలో జెల్లాకల్యాణి శ్రీనివాసులు ఏర్పాటుచేసిన శ్రీ కల్యాణిలేడీస్ ఎంపోరియంషాపును ఆయన ప్రారంభించారు. స్వయంకృషితో అభివృద్ధి సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట సర్పంచ్ గోదాసు శిరీషపృథ్వీరాజ్, వనంనర్సింహ,అంతటి మల్లేశంగౌడ్, కూనూరు శ్రీనివాస్‌గౌడ్, గంజి శ్రవణ్, నర్రా మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై జగన్ రాజకీయ కుట్ర తగదు

నవతెలంగాణ-రామన్నపేట

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పై అక్రమ కేసులు రాయించి రాజకీయ కుట్రతో అరెస్టు చేశారని, ప్రజాస్వామ్యంలో ఎంత మాత్రం తగదని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నర్సింహ,రాష్ట్ర రైతుసంఘం నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి విమర్శించారు.ఆదివారం మండలకేంద్రంలోని సుభాష్‌సెంటర్‌లో చంద్రబాబునాయున్ని అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆపార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టి.యన్.యస్.ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్, తెలుగుయువత మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్, రామన్నపేట బి.సి సెల్ మండల అధ్యక్షులు పున్న వెంకటేశం, పార్టీ పట్టణ అధ్యక్షులు దండుగుల రాములు, వెల్లంకి గ్రామ శాఖ అధ్యక్షులు పోచబోయిన నరసింహా, సిరిపురం గ్రామశాఖ అధ్యక్షులు గంజి వీరయ్య, గాదె యాదయ్య పాల్గొన్నారు.





దేశంలోనే అభివృద్ధిలో అగ్రగామి తెలంగాణ

- రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్

నవతెలంగాణ-వలిగొండరూరల్

దేశంలోనే అభివృద్ధిలో అగ్రగామి తెలంగాణ అని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు.మండలంలోని మొగిలిపాకలో నూతనంగా రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న యాదవ సంఘం భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలోనే సీఎం కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల సహకారంతో మళ్ళీ 3 వ సారి గెలిచి హ్యాట్రిక్ సాదిస్తారని అన్నారు.ఆ గ్రామంలో చేపట్టిన నాభిశిలపునర్‌ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకందారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు, పైళ్ల వనిత, ఎంపీపీ నూతి రమేష్ , మార్కెట్ కమిటీ చైర్మెన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి,సర్పంచ్ ముద్దసాని శశికళారెడ్డి, ఎంపీటీసీ తుమ్మల వెంకట్‌రెడ్డి, ముద్దసాని కిరణ్‌రెడ్డి, పనుమటి మమతా నరేందర్‌రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, నోముల మల్లెశం, బోళ్ల శ్రీనివాస్, ఎమ్మె లింగ స్వామీ తదితరులు పాల్గొన్నారు.



వాటర్‌క్యాన్లు పంపిణీ

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మున్సిపాలిటీ మూడో వార్డులో ఆదివారం, బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్య వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణఅధ్యక్షులు బంధారపు భిక్షపతి, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కానుక బాలరాజుగౌడ్, గుండ్లపల్లి భరత్‌గౌడ్, బూడిద శ్రీను, ఆకుల గణేష్, బాల్‌రెడ్డి, బూడిద భాస్కర్, గుడ్ల నరేష్‌కుమార్, గుండు నర్సింహాగౌడ్, ముక్కర్ల వెంకటేష్, ములుగు నర్సింహాగౌడ్, గుండ్లపల్లి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని గంజ్ హై స్కూల్లో ఉపాధ్యాయులు పాశం కృష్ణమూర్తికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కాగా, ఆదివారం హైదరాబాద్‌లో ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించారు. కాగా ఆదివారం ఉత్తమ ఉపాధ్యాయులను, ప్రొఫెసర్లను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులతో సత్కరించారు.

బీజేపీ తుంగతుర్తి అభ్యర్థిగా కడియం రామచంద్రయ్య దరఖాస్తు

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య తుంగతుర్తి అభ్యర్థిగా ఆదివారం రాష్ట్ర బిజెపి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేల్పుల బంగారు స్వామి, చిరబోయిన హనుమంతు, కడియం సోమన్న, కూరాకుల వెంకన్న, బయ్యాని రాజు, జక్కుల రాము యాదవ్, నర్సింగ్ మహేష్, పగిళ్ళ శంకర్,జమ్ము రమేష్,నాగు వెంకన్న, గాజుల మహేందర్, భూతం సాగర్, మది సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,గూడ మధుసూదన్, మల్లేష్, రాధారపు మేడబోయిన యాదగిరి, ఆకుల ఎల్లయ్య, వీరేష్, సోమయ్య, మల్లయ్య, ఈదునూరు సుభాష్ రెడ్డి, తీపి రెడ్డి సోమిరెడ్డి, ఝాన్సీ రాణి, ఇంద్రారెడ్డి, మూల వెంకటరెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు,దీన్ దయాల్, కళ్యాణ్ చందర్,గుంటి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు అండగా ఉంటాం

- ప్రెస్‌క్లబ్ జిల్లాఅధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్

నవతెలంగాణ-అనంతగిరి

ఇటీవల అనారోగ్యానికి గురైన మండల విలేఖరి కొత్తపల్లి ఉపేందర్ ను జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్ ఆదివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల కు తమ యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షడు పడిశాల రఘు,జిల్లా ప్రెస్ క్లబ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ తంగెళ్ళపల్లి లక్ష్మణ్ చారి, నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్,జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు కొలిచలం శ్రీను,కోదాడ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు బూర సత్యనారాయణ,అనంతగిరి యూనియన్ అధ్యక్షుడు నకిరి కంటి నాగేంద్రబాబు,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడిమెట్ల రామకృష్ణ,మురళి, ఈదయ్య,కరుణాకర్,సాయి తేజ,రాము,సతీష్,రవి,వెంకటేశ్వర్లు,మణికంత, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ స్ఫూర్తితో భూమి, భుక్తి, విముక్తి కోసం ఉద్యమించాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో భూమి, భుక్తి, విముక్తి కోసం తదితర ప్రజాసమస్యలపై ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ నాటి వీరతెలంగాణ స్ఫూర్తితో సమస్యలు లేని తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు దాటినా, చేసిన వాగ్దానాల అమలుకు కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రైతురుణ మాఫీ ఏకకాలంలో చేయకపోవడంతో అసలంతా వడ్డీ అయ్యిందని ఆందోళన వ్యక్తం చేశారు. లక్ష రూపాయల రుణ మాఫీతోపాటు వడ్డీ కూడా రద్దు చేయాలన్నారు. వ్యవసాయోత్పత్తులకు అయ్యే ఖర్చులు పెరగడం, దిగుబడి రాకపోవడం, ప్రభుత్వ మద్దతు ధరలు లేకపోవడంతో తీవ్రమైన అప్పుల ఊబిలోకి కూరుకుపోయారని గుర్తు చేశారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అన్ని శాఖలలో ఖాళిగా వున్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని అన్నారు. నాటి జాగిర్దారు, భూస్వామ్య వ్యవస్థకు, నైజామ్ నవాబుకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్పోరేటు చేతిలో కీలుబోమ్మలుగా ప్రధానమంత్రి పనిచేస్తున్నారని విమర్శించారు. దేశంలో ప్రజలకు కనీస మౌళిక సౌకర్యాలను కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. నిత్యావసర వస్తువులు ధరలు పెరగడంతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఉందన్నారు. ప్రవేటు కంపెనీలను, కార్పోరేట్ పెద్దలను ప్రోత్సహించడానికే ధరలను పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీజిల్లా నాయకులు పాలడుగు నాగార్జున,ఎం. ప్రభావతి, సిహెచ్ లక్ష్మినారాయణ, గంజి మురళీదర్, అనంతుల శంకరయ్య, ఎం.డి. సలీమ్, పి. నర్సిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, బూతం అరుణ తదితరులు పాల్గొన్నారు.

సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ

- కమ్యూనిస్టుల వీరోచిత పోరాటంతోనే నిజాం నుండి తెలంగాణ విముక్తి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జహంగీర్

నవతెలంగాణ-రామన్నపేట



భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం నాలుగు వేలమంది కమ్యూనిస్టులు ప్రాణాలర్పించి చేసిన మహాపోరాటాన్ని బీజేపీ తన మతోన్మాద రాజకీయాలకు ఉపయోగించుకుంటూ వక్రీకరిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్బంగా మండలంలోని మునిపంపుల గ్రామంలో సాయుధ పోరాట యోదులు గంప వెంకయ్య, ఉంద్రాతి రామయ్య స్మారక స్థూపాలకు పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పూలమాల వేసి జోహర్లు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ, అమానుషాలకు వ్యతిరేకంగా ఆంధ్రమహా సంఘం పెట్టి ఎర్రజెండా నాయకత్వంలో వీరోచితంగా పోరాటం చేశారన్నారు. రజాకార్లు వారికి ఊడిగం చేసే దొరలు, పటేండ్లు, భూస్వాములకు వ్యతిరేకంగా ఉవ్వెత్తున పోరాడారన్నారు.పదిలక్షల ఎకరాల భూమిని పంచి నాలుగు వేల గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు స్థాపించారన్నారు. ఎర్ర జండా నాయకత్వంలో కుల, మతాలకు అతీతంగా జరిగిన మహెూజ్వల పోరాటాన్ని హిందూ, ముస్లీం గొడవగా సృష్టించి చరిత్రను బిజెపి వక్రీకరిస్తుందని, సాయుధ పోరాటంలో ఎలాంటి పాత్ర లేని బీజేపీ రాజకీయాలకు ఉపయోగించుకోవడం హేయమైన చర్య అని అభివర్ణించారు. వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించే బీజేపీ విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, ప్రజానాట్యమండలి నాయకులు కందుల హనుమంతు, గంటెపాక శివకుమార్, గ్రామ శాఖ కార్యదర్శి తొలుపునూరి శ్రీనివాస్, జోగుల శ్రీనివాస్, బూడిద భిక్షం, జంపాలఉమాపతి, యండి మైనొద్దిన్, తొలుపునూరి చంద్ర శేఖర్, కుక్కడం స్వామి, నోముల రమేష్, మేడి బాషయ్య, సంజీవ, సిరిశాల యాదగిరి, ఉయ్యాల శ్రీనివాస్, మిర్యాల ప్రవీణ్‌కుమార్, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్దిదారులకు సంక్షేమఫలాలు అందించడంలో విఫలం



నవతెలంగాణ-మోతె

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందించడంలో విఫలమైందని మాజీ ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి విమర్శించారు.ఆదివారం మాజీ ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి సిరికొండ రాఘవపురం ఎక్స్ రోడ్డు పాల్గొని సిరికొండ గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకా లో అర్హులైన పేదలను మరచి బీఆర్ఎస్ పార్టీ తమ ఏజెంట్లకు అందిస్తుందని విమర్శించారు. ఇటీవల లబ్దిదారులకు అందించిన బీసీ మైనార్టీ దళిత బంధువు గృహలక్ష్మి పథకాలే ఇందుకు నిదర్శనమని ఆరోపించారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అందరికీ అండగా ఉంటామన్నారు బి ఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ కార్యకర్తల పైన అక్రమ కేసులు బనాయిస్తూ చిత్రహింసలు పెడుతున్నారని విమర్శించారు. దీనిని అప్పుతో సహా పూర్తి చేయవలసి వస్తుందని ఆరోపించారు. ఇటీవల రైతులకు యూరియా కొరత ప్రభుత్వం బాగా సృష్టిస్తుందన్నారు. కొరత తీర్చని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఏఐసీసీ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ సభ్యురాలుగా ఎన్నికైనందుకు ఆమెను ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో మండలఅధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి,కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి,రాంపురంతండా సర్పంచ్ నాగునాయక్, సామవెంకట్‌రెడ్డి, నందిగామ కృష్ణారెడ్డి,కోల లింగయ్య,మండవ శ్రీను,అర్వపల్లి గణేష్, వేట సైదులు పాల్గొన్నారు.



శ్రీ రేణుక ఎల్లమ్మ వాటర్‌ప్లాంట్ ప్రారంభించిన మహేందర్‌రెడ్డి

ఆలేరుటౌన్: ఆలేరు పట్టణంలో ఆదివారము మున్నూరు కాపు సంఘం భవనం ముందు ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్, గొంగిడి. మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా శ్రీ రేణుక ఎల్లమ్మ వాటర్ ప్లాంట్‌ను,ప్రొప్రైటర్, బీఆర్ఎస్ ,ఆలేరు పట్టణ మహిళా అధ్యక్షురాలు, సీసా. మహేశ్వరి, ప్రభాకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , ప్రజల త్రాగునీటి సౌకర్యార్థం, నన్యత ప్రమాణాలతో మంచి నీటిని సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మన్ వస్పరి.శంకరయ్య , వైస్, చైర్మన్, మాధవి వెంకటేష్, ఆర్టిఏ జిల్లా సభ్యులు ప%శీ%తం కృష్ణ, కళ్ళు గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఘనగాని. శంకర్, బి ఆర్ఎస్. పట్టణ అధ్యక్షులు, పుట్ట. మల్లేశం, వార్డు కౌన్సిలర్లు బేతి. రాములు, జూకంటి. శ్రీకాంత్, కర్రే. అశోక్, ఎం డీ.మదర్,జూకంటి. ఉప్పలయ్య, గణ గాని. నరసింహులు, సత్తయ్య , భైరి. మహేందర్, జూకాంటి.వెంకటేష్, చింటూ ఇతరులు పాల్గొన్నారు.

11 నుండి అంగన్వాడీల సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం

నవతెలంగాణ-భువనగిరి



అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని ,ఇతర సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూజిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అంగన్వాడీ ఉద్యోగులకు, కార్మికులకు,ప్రజలకు పిలుపు నిచ్చారు.ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బూరుగు స్వప్న, సిలువేరు రమాకుమారిలతో కలిసి సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులపై పనివారం పెరిగిందని, కానీ కనీస వేతనం అమలు కావడం లేదన్నారు.కనీస వేతనం రూ.26 వేలివ్వాలని కోరారు.సాక్షాత్తు ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయాలని సంవత్సరం కింద తీర్పు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నేటికి అమలు చేయడం లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బూరుగు స్వప్న, సిలువేలు రమాకుమారి జిల్లా నాయకురాలు శ్యామల,శ్యామల పాల్గొన్నారు.

అక్కెనపల్లి వాసుదేవరావు మృతి తీరని లోటు



- ఐలూ జిల్లా అధ్యక్షులు మామిడివెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

సీనియర్ న్యాయవాది అక్కెనపల్లి వాసుదేవరావు మృతి న్యాయవాదులకు తీరని లోటని ఒక గొప్ప మేధావిని కోల్పోయామని ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి అన్నారు.ఆదివారం అక్కెనపల్లి వాసుదేవరావు అంత్యక్రియల్లో పాల్గొని ఆయనకు ఘననివాళు లర్పించారు.నిరంతరం క్లైంట్లకు సేవలందిస్తూ తమ కుటుంబాన్ని తమ ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా పనిచేస్తున్నారని తెలిపారు.దీంతో న్యాయవాదులు తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నారని తెలిపారు.న్యాయవాదులతో ఆరోగ్యాలను జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయకర్, భువనగిరి రామన్నపేట బార్ అధ్యక్షులు నాగారం అంజయ్య, శోభన్‌బాబు, సీనియర్ న్యాయవాదులు యాపాల కృష్ణారెడ్డి కంపాటి యాదగిరి ప్రముఖ విద్యావేత్త కూరెళ్ల విఠలాచార్య, కొప్పుల యాదగిరి రెడ్డి, గోపీనాథ్ జినుకల ప్రభాకర్, హనుమంతు గౌడు, దుసర్ల నరేంద్రరావు, ఎండి మజీద్ బాసర అశోక్‌కుమార్ పాల్వంచ ఐలూరు జిల్లా ఉపాధ్యక్షులు జగత్తయ్య, ఐలు జిల్లా కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, బొడ్డు కిషన్ యాదాసు యాదయ్య ,రవికుమార్ ,విద్యాసాగర్, శ్రీకాంత్, లింగయ్య, శ్రీశైలం, దినేష్, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఆలేరుటౌన్ : ఆలేరు పట్టణంలో ఆదివారం పురపాలక, సంఘంలోని సాయి గూడెం తో పాటు పట్టణంలోని పలు వార్డులలో 55 లక్షల రూపాయలు విలువ చేసే ,సిసి రోడ్లకు యూత్ బిల్డింగ్ పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి. సునీత మహేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం బృందావన్ కాలనీలో హరితహారం కార్యక్రమంలో భాగంగా కాలనీవాసులతో కలిసి మొక్కలు నాటారు. సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు పట్టణ అభివృద్ధికి తమ్ముడు 20 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని, ప్రస్తుతం మరో 15 కోట్ల రూపాయల నిధులు పట్టణ అభివృద్ధి కొరకు కేటాయించడం జరిగిందన్నారు.త్వరలోనే పనులు పూర్తయితాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, పోరెడ్డి శ్రీనివాస్, పురపాలక సంఘం చైర్మన్, వస్పరి. శంకరయ్య వైసు చైర్మన్, మొరిగాడి ,మాధవి వెంకటేష్, ఆర్టిఏ, జిల్లా సభ్యులు పంతం. కృష్ణ,కౌన్సిలర్ బి.రాములు, కౌన్సిల్ సభ్యులు, సీసా.రాజేష్, గనగాని. నరసింహులు,గన గని. లక్ష్మి, గనగాని. ఆనంద్, సీసా. సత్తయ్య, ఘనగాని. ఆనంద్,గానగాని. శశి, కటకం. మల్లేష్, టీజాని. బాలరాజు,ఎస్. సంతోష్, ఎ.పాపయ్య, తరిగొప్పుల . రమేష్, బృందావనం కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఐలమ్మ ఉద్యమం స్ఫూర్తి దాయకం

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ ఉద్యమం స్ఫూర్తిదాయకమని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రజక భవనం వద్ద మున్సిపాలిటీ రజక సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి అనంతరం మాట్లాడారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నవాబులను, జమీందారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో తన ఇల్లునే కార్యాలయంగా మార్చడమే కాకుండా తన కుటుంబాన్ని సైతం బోరుబాటలో నడిపిన వీర వనిత, ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ చేసిన పోరాటం మలిదశ తెలంగాణ ఉద్యమానికి నాంది పలికిందన్నారు. అనంతరం ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ మాట్లాడుతూ బాంచన్ నీ కాల్మొక్త అనే రోజుల్లో ఐలమ్మ చేసిన పోరాటం నిప్పు కణం లాంటిదని అట్టి పోరాటం లో ఆమె చూపిన ధైర్య సాహసాలు ఎన్నో గ్రామాలకు, ఆ ప్రాంత ప్రజలకు ఉత్తేజాన్ని ఇచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ సొల్లేటి ప్రభాకర్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, డిసిసిబి చైర్మన్ సంపత్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుగు లక్ష్మీనారాయణ, టీఎన్జీఓఎస్ జిల్లానాయకులు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఐక్య ఉద్యమాలకు సిద్ధమవ్వాలి

- సీఐటీయ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

కార్మికులు ఐక్య ఉద్యమాలకు సిద్ధమవ్వాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో చెన్నగిరి లక్ష్మీనర్సింహస్వామి ఆటో యూనియన్ సీఐటీయు (అనుబంధం) కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జెండాను వడ్డెపల్లి రాములు ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో దోనూరు నర్సిరెడ్డి మాట్లాడుతూ ఆటో యూనియన్ కార్మిక సోదరులు పెరిగిన పెట్రోల్,డీజిల్ ధరల వల్ల సంపాదించిందంతా బ్యాంకు లోన్లకే సరిపోతుందన్నారు.ట్రాలీ ఆటో వాహనంతో బ్రతుకులు భారమై కుటుంబ పోషణ కష్టసాధ్యమైందన్నారు.ట్రాలీ ఆటో కొనుక్కునేందుకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలన్నారు.ట్రాలీ ఆటో కార్మికులను ఫైనాన్స్ సమసలు, పోలీసుల వేధింపులు,పార్కింగ్ సమస్యలు వేధిస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు కొంగరి మారయ్య,రాచకొండ కృష్ణ, ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడు వడ్డెపల్లి రాములు,ఉపాధ్యక్షులు చింతకింది వీరయ్య, కోశాధికారి చిలువేరు నర్సింహం,ప్రధాన కార్యదర్శి జనగాం నర్సింహ,సభ్యులు రాపోలు భిక్షం,చెదురువల్లి యాదగిరి, కొర్రనాను,రేవనపల్ల గోపాలు,జనగా సతీష్, రాజు,దుర్గం అశోక్,రావులు అంజి,ఎండి అబ్బు,కృష్ణ,యందగిరి, కుమార్ తదితరులు ఉన్నారు.

టోల్ ప్లాజా వద్ద భారీగా నిలిచిన వాహనాలు

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని టోల్ ప్లాజా యజమాన్యం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



గూడూరు టోల్‌ప్లాజా వద్ద ప్రతి ఆదివారం సాయంత్రం వాహనాలు భారీ సంఖ్యలో నిలిచిపోవడంతో వాహనదారులు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయంపై టోల్‌ప్లాజా యాజమాన్యానికి పలుమార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి. టోల్ ప్లాజా వద్ద సిబ్బందిని తగ్గించడం ఒక కారణం అయితే రెండవ కారణం ఫాస్ట్ టాగ్ నెలసరి రీచార్జ్ చేయని వాహనాలు ఉన్నప్పుడు వాటికి డబ్బులు వసూలు చేయాల్సి ఉంటుంది. వారు డబ్బులు చెల్లించాలంటే సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఒక వాహనానికి సుమారు ఐదు నుంచి పది నిమిషాలు సమయం పడుతుంది. పదుల సంఖ్యలో ఉన్న ట్రాఫిక్ వందల సంఖ్యలోకి చేరుకుంటుంది.

తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీనర్సింహాస్వామి దేవస్థానానికి శని, ఆదివారాలలో తెలంగాణ రాజధాని హైదరాబాదు నుంచి భక్తులు వందలు,వేల సంఖ్యలో యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దర్శనార్థం వస్తుంటారు. అదే సమయంలో యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి పేరుతో యాదాద్రి భువనగిరి జిల్లా లో యాదాద్రి దేవస్థానం పరిసర ప్రాంతంలో 15 కిలోమీటర్ల లోపు రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగుతుంది. అందరూ ఉదయం వచ్చి సాయంత్రం హైదరాబాదుకు బయల్దేరుతుంటారు.సుమారు నాలుగు నుంచి సాయంత్రం ఏడు గంటల సమయం వరకు యాదాద్రి టోల్‌ప్లాజా అనగా గూడూరు టోల్ ప్లాజా వద్ద వాహనాలు భారీగా నిలిచిపోతున్నాయి. టోల్ ప్లాజా దాటాలంటే అరగంట నుంచి గంట సమయం పడుతుంది అని భక్తులు, రియల్ టర్లు, సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయంపై టోల్ ప్లాజా మేనేజర్ తేజోనిదిని సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

ప్రతి ఆదివారం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం

ప్రముఖరియల్టర్-గిలక వెంకటేశ్వర్లు

ప్రతి ఆదివారం గూడూరు టోల్ ప్లాజా వద్ద సుమారు గంటకు పైగా సమయం పడుతుందని, టోల్ప్లాజ దాటాలంటే ఒక్కో సందర్భం రెండు గంటలకంటే ఎక్కువ సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సరిపడా సిబ్బంది లేకపోవడం, గుట్టకు వచ్చే యాత్రికులు తిరిగి వెళ్లే సందర్భం కావడంతో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

అక్రమ కేసులతో చంద్రబాబు నాయుడును ఆపలేవు

నవతెలంగాణ -మునుగోడు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం , టీడీపీజాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడునీ రాజకీయంగా ఎదుర్కోలేక ఏపీ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు చేస్తుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కలి ఐలయ్య యాదవ్ విమర్శించారు. ఆదివారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో కేంద్రంలో చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఏపీ సీఎం జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడతూ జెడ్ ప్లస్ కేటగిరీలో ఉన్న చంద్రబాబు నాయుడు పై అనేక పర్యాయాలు దాడులు చేయడం.. అక్రమంగా కేసులు నమోదు చేసి అ ప్రజాస్వామికంగా జగన్ ప్రభుత్వం వ్యవరిస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావు, అధికార ప్రతినిధి ఎండి షరీఫ్ , నాయకులు పొడపంగి సైదులు , నెట్టు శ్రీకాంత్ , పగడాల లింగయ్య , కొలను వేణుగోపాల్ రెడ్డి మోగుదాల లక్ష్మీనారాయణ , గంట అంజయ్య , కొలుకులపల్లి జయెంధర్, పందుల నరసింహ , ఇటికలపాటి ఆరోగ్యం , సింగం గిరిధర్ , రాములు, కాసర్ల అంజయ్య , వలిగొండ మాధవ్ , గాలబ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.ఆదివారం పట్టణంలోని కేఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో కోదాడ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న టీచర్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడా రంగాఅభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అనేక మండలాల్లో క్రీడా ప్రాంగణాలు మీని స్టేడియంలో నిర్మించామన్నారు. ప్రతి పాఠశాలకు క్రీడలసామగ్రి కొనుగోలుకు వేలాది రూపాయల నిధులు కేటాయించామన్నారు. అనంతరం క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సురేష్, ప్రీమియర్ లీగ్ కెప్టెన్ కెప్టెన్ క్రికెట్ అకాడమీ వ్యవస్థాపకులు షేక్ సిద్దిక్ లు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే బ్యాటింగ్ బౌలింగ్ చేసి క్రీడాకారులను హుషారెత్తించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్, క్రికెట్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గయ్య, కన్వీనర్ చందా శ్రీనివాసరావు, ప్రెస్ పబ్లిసిటీ ఇన్‌చార్జి బడుగుల సైదులు, సభ్యులు తీగల నరేష్, నాగేశ్వరరావు, డి.లక్ష్మీనారాయణ, ఖాజా, సురేష్, అంకిరెడ్డి, జబ్బార్, పట్టణ కౌన్సిలర్లు కదిర్‌పాషా, ఒంటిపులి రమా శ్రీనివాస్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎలక్షన్ టాక్
సోమవారం | సెప్టెంబర్ 11,2023 | www.navatelangana.com

కేసీఆర్ తోనే రాష్ట్ర అభివృద్ధి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

సీఎం కేసీఆర్‌తోని రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి జరిగిందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింత చెట్టు తండా గ్రామంలో మన ఊరు మన ప్రభుత్వం మన పథకాలు అనే కార్యక్రమంలో పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేనావత్ కైకాబద్దు నాయక్, ఎంపీటీసీ నేనావత్ లక్కీ దాస్ నాయక్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, రైతుబంధు మండలఅధ్యక్షులు కేసానిలింగారెడ్డి, బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు దస్రునాయక్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఆర్ రాంబాబు నాయక్, ఉప సర్పంచ్ నాను నాయక్, చందర్‌నాయక్ పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసనలు

నవతెలంగాణ-మునగాల

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేకవిధానాలకు నిరసిస్తూ ఆదివారం సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవర వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభు త్వం నిత్యావసర సరుకుల ధరలను ఇబ్బడి ముబ్బడిగా పెంచి ప్రజలపై భారాలు మోపిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, రైతుసంఘం జిల్లా నాయకులు షేక్ సైదా, రావులపెంట వెంకన్న, శంభయ్య, బత్తిని ఉమాశంకర్, కోదాడ రామచంద్రు పాల్గొన్నారు.



బంధుపథకాలన్ని బందయ్యే పరిస్థితికి వచ్చింది

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు, దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు అన్ని చివరికి బంద్ అయ్యే పరిస్థితికి వచ్చిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు , మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. ఆదివారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ రెండో వార్డు కౌన్సిలర్ సత్తెమ్మ మొదటి వర్ధంతికి హాజరై నూతనంగా ఏర్పాటు చేసిన ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ వస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అధికారంలోకి వచ్చిన అనంతరం హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారని ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా అడిగే వారిపై కేసులు పెడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో పథకాలన్నీ టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు నలుగురికి ఇచ్చి మిగిలిన వారికి గెలిచిన తర్వాత ఇస్తానని ప్రజలను మోసం చేయడం జరుగుతుందని తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాకుండా నేను అడ్డుకుంటానని కేసీఆర్ చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి 9 ఏండ్లు రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వానికి తొమ్మిదిన్నర ఏళ్ళు పూర్తవుతుందని ఈ రెండు పార్టీలు కూడా ఓట్ల కోసం ప్రజల ముందుకు వచ్చి మూడవసారి మాకు అధికారం ఇవ్వాలని రాబోతున్నారని ప్రతి ఓటరు ఆలోచించాలని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మొదటి రెండవసారి ఎన్నికలలో లోని మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏంటి ఆ హామీలు ఎంతవరకు నెరవేరాయి అనేది పరిశీలించుకోవాలని అన్నారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం పార్లమెంట్లో తీసుకువచ్చే బిల్లులు దేశ భవిష్యత్తుని ప్రజలందరి భవిష్యత్తుపై ఆధారపడి ఉందని కేంద్ర ప్రభుత్వం తీసుకునే మంచి నిర్ణయాలు ప్రజల సమస్యలు చాలావరకు పరిష్కారం అవుతాయని ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే నష్టం జరుగుతుందని ప్రజలు నష్టపోతారని అన్నారు. 9 సంవత్సరాల కాలంలో మోడీ అనుసరించిన విధానాలు తీసుకొచ్చిన చట్టాలు కూడా దేశానికి సమాజానికి ప్రజలకు నష్టం కలిగించే విధంగానే ఉన్నాయని అన్నారు. నూటికి 80 శాతం మంది వాళ్ళ శ్రమతో సంపాదించుకున్న సంపదను పన్నులుగా చెల్లిస్తుంటే బడా బాబులు బ్యాంకు రుణాలు తీసుకొని ఎగ్గొడుతున్నారని అన్నారు.అధికారంలోకి వస్తే ధరలు తగ్గిస్తానని ధరను నియంత్రిస్తానని చెప్పి నియంత్రించగా పోగా హద్దు అదుపు లేకుండా గత ప్రభుత్వాల కంటే కూడా బరితెగించి



గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచడం జరిగిందని అన్నారు. ప్రజలపై మోయలేని భారం జీఎస్టీ రూపంలో తీసుకువచ్చి ప్రజలపై భారం మోపుతున్నారు అన్నారు. రాష్ట్రాలకు ఉండే అధికారాలన్నీ కూడా తమ గుప్పిట్లో ఉంచుకోవడం జరిగిందని తెలిపారు. పన్నుల మీద పన్నులు వేసి ఆదాయం రాబడుతున్నారని ఉన్న ఆస్తుల నమ్మి ప్రైవేట్ పరం చేస్తున్నారన్నారు.మోడీ ప్రభుత్వం అధికారులకి రాకముందు 60 లక్షల కోట్లు అప్పు ఉంటే మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోటి 50 లక్షల రూపాయల అప్పులు తీసుకువచ్చి ప్రజలపై మోయలేని భారం మోపుతున్నారని అన్నారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజలకు అనుకూలంగా పనిచేసే ప్రభుత్వం కాదని ప్రజల వ్యతిరేక ప్రభుత్వమని కేవలం కొద్దిమంది బడా సంపన్నులుగా కార్పోరేట్ శక్తుల కోసమే కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. మోడీ అధికారంలోకి రాకముందు ఆదానికి ఆస్తి కేవలం 50 వేల కోట్లు ఉండేదని ఈరోజు ఆదాని ఆస్తి 11 లక్షల కోట్లకు చేరిందని అన్నారు. ప్రజల మధ్య మతవిద్వేషాలు రెచ్చగొట్టి దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బూసి రెడ్డి పాండురంగారెడ్డి. తిరుమలగిరి సాగర్ వైస్ ఎంపీపీ దిలీప్ రెడ్డి, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గోవర్ధన్, కోటిరెడ్డి, శంకర్ నాయక్,రమేష్, సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు రుణాలందేదెప్పుడో..?

- ఆశగా ఎదురుచూస్తున్న మైనార్టీలు
- జిల్లాలో 3,294 మంది దరఖాస్తుదారులు
- మొదటి విడతలో 480 మందికే అవకాశం
- విడుదల కాని బడ్జెట్, పూర్తి కాని ఎంపికలు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తునట్లు.. పలు సందర్భాల్లో సీఎం కేసీఆర్ తెలిపారు.అయితే ఆచరణలో మాత్రం అది అమలు కావట్లేదనే ఆరోపణలు ఉన్నాయి. గత తొమ్మిదేళ్లలో కాలంలో మైనార్టీల స్వయం ఉపాధి కోసం రెండు సార్లు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారు. గత నెల రోజుల క్రితం మైనార్టీలకు. రూ.లక్ష ఆర్థిక సహాయం అని ప్రకటించిన అది ఆచారణలోకి రావడం లేదు. ఆరేండ్ల క్రిందట జిల్లాలో 56 యూనిట్లు అధించగా తాజాగా మరో 138యూనిట్లు అందిచారు.ఇస్తామన్న రూ.ఒక్క లక్ష ఆర్థిక సహాయానికి బడ్జెట్ విడుదల కాక పోగా.దీనికి తోడు అధికారుల అలసత్వంతో స్వయం ఉపాధి అందని ద్రాక్షగానే మిగిలిపోయింది.

రెండు విడతల్లో 138 యూనిట్లు...

2022-23 ఆర్థిక సంవత్సరంలో మైనార్టీలకు సబ్సీడి రుణాలు ఇంచేందుకు 2022 డిసెంబర్11న నోటిఫికేషన్ విడుదల చేసింది. సూర్యాపేట జిల్లాకు ముందుగా 69 యూనిట్ల కేటాయించగా 3,126 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం కొద్ది రోజుల తరువాత మరో 69 యూనిట్లును కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో జిల్లాకు 138 యూనిట్లు మంజూరు అయినాయి. అయితే ఈ రుణాల పంపిని పూర్తి కాకముందే మైనార్టీలు ముస్లిం, సిక్కులు, పార్శీలు, జైనులు, బౌద్ధులకు వందశాతం సబ్సిడీ రుణాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వీరితో పాటు క్రిష్టియన్ మైనార్టీలకు కూడా రుణాలు ఇస్తామని పెర్కొన్నది.

రూ. లక్ష సహాయం అందలేదు..

జిల్లాలో 2022%-23 ఆర్థిక సంవత్సరంలో మైనార్టీలకు ప్రభుత్వం కేటాయించిన 138 యూనిట్లకు దరఖాస్తులు చేసుకున్న 3,126 మందిని రూ. 1లక్ష ఆర్థిక సహాయం కింద దరఖాస్తులు చేసుకున్న వారిగా పరిగణించాలని, క్రిస్టియన్ మైనార్టీల నుండి మాత్రమే దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం ఆదేశించింది. గతంలో దరఖాస్తులు చేసుకున్న మూస్లీం మైనార్టీలు 3,126 మందితో పాటు తాజాగా దరఖాస్తులు చేసుకున్న 306 మంది క్రిస్టియన్ మైనార్టీలు రూ.1లక్ష ఆర్థిక సహాయం జాబితాలో చేరారు.అయితే ఇటీవల జిల్లా అధికారులు 2022%--%23 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు మంజూరైన 138 యూనిట్లకు లబ్దిదారులను ఎంపిక చేసి రూ. 13.8 కోట్లు పంపిణి చేశారు. వీటినే రూ. 1లక్ష ఆర్థిక సహాయం కింద చూపుతున్నారే తప్ప జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 120 మంది చొప్పున మైనార్టీలకు ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పినట్లుగా ఎక్కడ లబ్దిదారుల ఎంపిక జరుగలేదు. ప్రభుత్వం రూ.1లక్ష ర్థిక సహయానికి బడ్జెట్ కేటాయించలేదని సమాచారం.



రైతులకు అందుబాటులో యూరియా

- విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఏఈఓలపై చర్యలు
- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రైతులకు అవసరానికి తగిన యూరియా నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.ఆదివారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో వ్యవసాయ అధికారులతో యూరియా ఇతర ఎరువుల గురించి సమీక్షించారు. జిల్లాలో రైతులు అధైర్యపడకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఏఈవోలు, ఏవోలు రైతులకు అందుబాటులో ఉంటూ యూరియా సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని తెలిపారు. జిల్లాలో అవసరదృష్ట్యా1000 మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్ర మంత్రి గుంట కండ్ల జగదీశ్‌రెడ్డి వ్యవసాయ మంత్రితో మాట్లాడి తెప్పించడం జరిగిందన్నారు.మరొక 1000 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానున్నాయని తెలిపారు.డీసీఓ, ఏఈఓల అవగాహనా లోపం వల్ల రైతులు ఇబ్బంది పడాల్సి వచ్చిందన్నారు.జిల్లాలో యూరియా నిల్వలు ఉన్నాయని పేర్కొన్నారు.ఈ వారం రోజులు వ్యవసాయ అధికారులు ఉదయం 8:30 నుండి రాత్రి 7 గంటల 30 నిమిషాల వరకు రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.యూరియా నిల్వలపై సొసైటీల వారీగా రివ్యూ చేశారు. ప్రభుత్వ పాలసీ ప్రకారం యూరియా బఫర్ స్టాక్ మార్క్ ఫెడ్ వారి వద్ద 2800 నిల్వలు ఉన్నాయని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పాలకీడు ఏవోకు అలాగే బురుగడ్డ,నెమ్మికల్, వర్ధమానుకోట, నడిగూడెం, హుజూర్‌నగర్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డీఈవో రామారావునాయక్ కలెక్టర్ తెలిపారు. రైతులు అవసరం మేరకే యూరియా వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎంమార్క్ ఫెడ్ జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్, జగ్గునాయక్, వాసు, స్వర్ణ, సునీత, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దండు మైసమ్మ దీవెనలు ఎవరికో...!

- మొక్కులు మొక్కిన నాయకులు
- ప్రత్యేక పూజలు చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డి,దామన్న, పటేల్, సంకినేని
- హీటెక్కుతున్న పేట రాజకీయాలు
- ఆసక్తిగా గమనిస్తున్న ప్రజలు

నవతెలంగాణ-సూర్యాపేట

ఇంకా మూడు నెలలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా సరే గెలవాలనే తపన,కసితో టిక్కెట్ల కోసం పోటీ పడుతున్న నాయకులు దండు మైసమ్మ దీవెనల కోసం క్యూ కట్టారు.ఆత్మకూరు(ఎస్) మండలపరిధిలోని నెమ్మికల్ వద్ద ఉన్న దండుమైసమ్మ దేవాలయా విస్తరణతో పాటు విగ్రహా ప్రతిష్ఠాకార్యక్రమం జరిగిన విషయం తెల్సిందే. కాగా ఆదివారం దేవాలయం వద్ద భక్తులు బోనాల పండుగ నిర్వహించారు.దీంతో ప్రజలతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు,ఎమ్మెల్యే టిక్కెట్లు ఆశిస్తున్నా వారు అమ్మ వారి దర్శనానికి పోటెత్తారు.ప్రధానంగా బీఆర్ఎస్‌అభ్యర్థి, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి,కాంగ్రెస్ నుండి టిక్కెట్ తమదంటే తమదే అంటున్న మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, పటేల్ రమేశ్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వేంకటేశ్వరావు దండు మైసమ్మ తల్లిని దర్శించుకున్నారు.ఈ నేపథ్యంలో తమ మనస్సుల్లోని కోరికలను అమ్మ వారి చెంత పెట్టి ఏకరువు పెట్టారు. ఇందులో భాగంగా మంత్రి జగదీశ్‌రెడ్డి ఇప్పటికే నియోజకవర్గంలో వందలాది సార్లు సుడిగాలి పర్యటనలు చేశారు.అదేవిధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలు, లబ్దిదారులకు చెక్కుల అందజేత తదితర కార్యక్రమాలతో ప్రజల మధ్య బిజీబిజీగా ఉంటున్నారు.ఇదిగాక జీజేఆర్ కప్ అంటూ నియోజకవర్గంలో నెల రోజుల పాటు వివిధ రకాల క్రీడలు నిర్వహించారు.ఇందులో భాగంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఇంకా ఇంటింటికి గోడగడియారాలు అందజేశారు.ఈ రకంగా ఏదో ఒక కార్యక్రమం చేపడుతూ నిత్యం ప్రజలతో టచ్‌లో ఉంటున్న విషయం తెల్సిందే. ఇదిగాక ఇటీవలే జిల్లా కేంద్రంలో నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ సభ ఆయన లో జోష్ పెంచింది. కాగా ఈ సభలో మునుపెన్నడూ లేని విధంగా సియం కేసీఆర్ మంత్రి ని పొగడ్తలతో ముంచెత్తిన విషయం తెల్సిందే. సభ సక్సెస్‌ను మంత్రితో పాటు నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు చెందిన ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేస్తున్న క్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్ ఎపిసోడ్ పార్టీని కుదిపేసింది.దీంతో జిల్లా కేంద్రంలో రాజకీయాలు ఒకేసారి వేడెక్కాయి. జానయ్య ఎపిసోడ్ రాష్ట్రంలో హాట్‌టాఫిక్‌గా మారిన విషయం తెలిసిందే.అజ్ఞాతంలోకి వెళ్లిన జానయ్యయాదవ్ 15 రోజుల తర్వాత వీడియోలో మాట్లాడుతూ ప్రత్యక్షమయ్యారు.తనపై పెట్టిన అక్రమ కేసులపై న్యాయ విచారణకు సిద్ధమని తప్పు అని తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని ప్రకటించారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇదిగాక వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా జానయ్య పోటీ చేయడం ఖాయమని ఆయన వర్గీయులు సోషల్ మీడియా వేదికగా ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ ఎపిసోడ్ బీఆర్ఎస్‌కు కొంచెం మింగుడు పడని విధంగా మారింది.ఇదిలావుండగా వర్గ రాజకీయాలకు నిలయమైన కాంగ్రెస్‌లో టికెట్ల లొల్లి కొనసాగుతూనేఉంది.ఇందులో భాగంగా కరుడుగట్టిన కాంగ్రెస్ వాది, మాజీమంత్రి, సీనియర్ నాయకులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మోకాళ్ల ఆపరేషన్ అనంతరం తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా నియోజకవర్గంలో పర్యటనలు నిర్వహిస్తున్నారు.ఎలాగైనా సరే ఈసారి తప్పనిసరిగా ఎమ్మెల్యేగా గెలవాలని






తపిస్తున్నారు. ఈ క్రమంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఏఐసీసీ ఎలక్షన్ కమిటీలో చోటు దక్కడం దామన్నకు కలిసొచ్చే అంశమని ఆయన వర్గీయులు టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేసిన విషయం తెలిసిందే.ఇదిగాక మేనిఫెస్టో కమిటీలో దామన్నకు చోటు దక్కడం పట్ల ఆయన వర్గ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాలతో పాటు ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే వద్ద తన సీనియార్టీ ప్రస్తావనతో దామన్న టిక్కెట్‌పై పూర్తి భరోసాతో ఉన్నట్టు తెలుస్తోంది. అదేవిధంగా టికెట్ నాదే...గెలుపు తనదే అంటూ దామోదర్‌రెడ్డి దూసుకు పోతున్నారు.ఇకపోతే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సన్నిహితుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి మాత్రం టిక్కెట్ తనదే అనే పూర్తి నమ్మకంతో నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేపడుతున్నారు.గత ఎన్నికల సమయంలో ఢిల్లీ వార్ రూమ్‌లో తనకు ఇచ్చిన హామీ మేరకు టిక్కెట్ తనదే అంటూ చెబుతున్నారు. దీంతో గత ఎన్నికల సమయంలో మాదిరిగానే ఈసారి కూడా ఇరువురి మధ్య టికెట్ కోసం పోటీ నెలకొనే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదిలావుండగా కార్యకర్తలు మాత్రం టికెట్ ఎవ్వరికీ వచ్చిన సరే కాంగ్రెస్ పార్టీని గెలుపించుకోవాలనే దృఢ సంకల్పంతో ఉన్నట్టు సమాచారం. ఇక బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరావు తనకు ఇవే చివరి ఎన్నికలు అంటూ ప్రజల వద్దకు వెళ్తున్నారు. ఇటీవలే హార్ట్ ఆపరేషన్ చేయించుకొని వచ్చిన ఆయన తగ్గేదెలే... అంటూ బీఆర్ఎస్‌పై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. బీఆర్ఎస్‌లో ఉన్న కొంతమంది అక్రమాలపై త్వరలో బహిరంగ లేఖ తీస్తానంటూ చేసిన ప్రకటన చర్చనీయాంశంగా మారింది.ఇదిలావుండగా బీజేపీ నుండి బోళ్ల కర్నాకర్, బూర మల్సూర్‌గౌడ్ ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.ఇదిగాక డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్ కూడా బీజేపీ నుండి టిక్కెట్ ఆశిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. దీంతో బీజేపీలో టికెట్లు ఆశిస్తున్నా వారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సంకినేనికి కొంత తలనొప్పిగా మారే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ప్రస్తుతం బిసి వాదం తెరపైకి రావడం కాంగ్రెస్ 34 మంది బీసీలకు టిక్కెట్లు ఇవ్వాలని నిర్ణయించడంతో ఆయా వర్గాల్లో టిక్కెట్లను ఆశిస్తున్నా వారి సంఖ్య పెరగనున్నది.బీసీవాదం అన్ని పార్టీలో హాట్‌టాఫిక్‌గా మారింది.ఈ రకంగా పేటలో ప్రధాన పార్టీలలో టికెట్ల హిట్ స్టార్టయ్యింది.ఇందులో భాగంగానే మంత్రితో పాటు టికెట్ల రేసులో ఉన్న వారు నియోజకవర్గంలో పెండ్లిలు, చావులు, దినాలు,వివిధ రకాల ఫంక్షన్‌లలో పాలొంటూ ప్రజల దరి చేరుతున్నారు.ఈ నేపథ్యంలో మంత్రితో పాటు టికెట్లను ఆశిస్తున్నా వారు దండు మైసమ్మ దేవాలయం వద్దకు వచ్చి గర్భాలయంలో ప్రత్యేకపూజలు చేశారు. అమ్మ వారు ఎవర్ని కరుణిస్తుందో వేచిచూడాలి.కాగా జిల్లా కేంద్రంలో రాజుకుంటున్న ఎన్నికల రాజకీయ వేడిని ప్రజలు మాత్రం ఆసక్తిగా గమనిస్తున్నారు.

ప్రజాసేవలో ముందుకు దూసుకెళ్తున్న ఇమ్మడి సోమనర్సయ్య

- నాడు సామాన్య వ్యాపారిగా..నేడు రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక
- నిరుపేదలకు అభాగ్యులకు అపన్నహస్తం అందజేస్తున్న వైనం
- ప్రజల వ్యాపారుల అభిమానాన్ని ఇమ్మడి సోమనర్సయ్య

నవతెలంగాణ-తిరుమలగిరి

సామాన్య వ్యాపారిగా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో అడుగుపెట్టిన ఇమ్మడి సోమరసయ్య నేడు అంచలంచెలుగా ఎదిగి ప్రజా సేవలో ముందుకు దూసుకెళ్తున్నారు.ఆనాడు ఉమ్మడి వరంగల్ జిల్లా నేడు జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం చెన్నూరు గ్రామంలో జన్మించి సామాన్య వ్యాపారిగా వ్యాపార రంగంలో అడుగుపెట్టి నేడు ఎందరికో ఆదర్శంగా నిలిచాడు. తిరుమలగిరి మార్కెట్లో కమిషన్ వ్యాపారం ప్రారంభించక ముందు తమ స్వగ్రామంలో విద్యాభ్యాసంతో పాటు చిరు వ్యాపారాలు చేస్తూ కష్టించి పనిచేసి గుర్తింపు పొందారు. తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్లో సామాన్య వ్యాపారిగా అడుగుపెట్టి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తూ వారి మన్ననలను పొంది వ్యాపారంగంలో పురోగతి సాధించారు. అనంతరం తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని తొండ గ్రామ శివారులో రైస్ మిల్లు ఏర్పాటు చేసి తమ వ్యాపారాన్ని ప్రారంభించారు. మార్కెట్లో ఒకప్పుడు ఒక వెలుగు వెలిగి నేడు జిల్లా స్థాయిలో గుర్తింపు పొందారు. వ్యాపారంలో వ్యాపారులతో కలిసి మెలిసివారితో పోటీగా వ్యాపారం చేసి రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించి వారి



గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. నేడు రైస్ మిల్లర్స్ వ్యాపారం ప్రారంభించి వంద లాది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. తిరుమలగిరి కమిషనర్ అసోసియేషన్ అధ్యక్షులుగా, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఉన్న కాలంలో ఎందరో నిరుపేదలకు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించి ప్రత్యేక గుర్తింపును పొందారు. ఆపదలో ఉన్నవారు అయ్యా అంటు దగ్గరికి వస్తే తమకు తోచినంత సహాయం చేసి అందజేశారు. అలాగే నిరుపేదల పిల్లల చదువుల కోసం నిరుపేదలకు ఆర్థికంగా ఆదుకోవడం వారి కష్టాల్లోనూ అండగా నిలిచి అపన్న హస్తం అందించారు. అనంతరం మండలంలో ఆర్యవైశ్య సంఘంతో పాటు వాసవి క్లబ్,లైన్స్ క్లబ్ లో ప్రతి సంవత్సరం ఎంతోమందికి ఎంతో సహాయాన్ని అందిస్తూ నియోజకవర్గంతో పాటు జిల్లా స్థాయిలోనే గుర్తింపు పొందారు. నేడు వీరందరికీ పెద్దన్నయ్య నిలిచిపోయారు. వీరి సేవలను గుర్తిస్తూ జిల్లాలో ఇటీవల జరిగిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి తో పాటు తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ వారికి ఎంతగానో సహకరించారు. వారి అడుగుజాడల్లో నిత్యం పనిచేస్తూ నేడు జిల్లా రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు పొంది ప్రజల అభిమానాన్ని పొందారు. ఇంత కృషి చేస్తున్న సూర్యపేట జిల్లాలోని వ్యాపారులకు ఆదర్శంగా నిలిచారు.ఎన్నో దేవాలయాలు, దేవతల విగ్రహాలు నెలకొల్పి తమ ఆదరాభిమానం చాటుకున్నారు. అనాధ విద్యార్థులు పేదలకు అనాధ ఆశ్రమంలో ఎందరికో తమకు తోచిన సహాయం చేస్తూ వారిని చేరదీస్తున్నారు.ఇన్ని ప్రజాసేవలు చేస్తున్న ఇమ్మడి సోమనర్సయ్యను వారి సేవలను మనం గుర్తించి అభినందించాల్సిందేనని పలువురు తెలిపారు.



ఆటో నడిపి సందడి చేసిన మంత్రి

నవతెలంగాణ-చివ్వెంల

ఎన్నికల వేళ మాత్రమే కాదు.. సంక్షేమ పథకాలు పంచే వేళలో కూడా ప్రజల పాత్రల్లోకి ఒదిగిపోవడమే ఆయన నైజం... నిత్యం ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ ప్రజల మధ్యలో గడిపే రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తన అభిమాని కోరిక మేరకు ఆటో నడిపి సందడి చేశారు.అదే ఆటోలో గృహలక్ష్మి లబ్దిదారుడి ఇంటికి వెళ్లి నూతన గృహానికి శంకుస్థాపన చేసి సొంతింటి కలను నెరవేర్చారు.ఆదివారం మండలంలోని మున్యానాయక్‌తండాలో గృహలక్ష్మి లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయడంతో పాటు పలుగృహాలకు శంకుస్థాపన చేసేందుకు మంత్రి వస్తున్నారన్న విషయం తెలుసుకున్న అయన అభిమాని బానోతు రవినాయక్ తాను నూతనంగా కొనుగోలు చేసిన ఆటోను తన అభిమాన నేత జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలని కోరడం, ,వెంటనే అభిమాని కోరిక మేరకు ఆటోను నడిపి ప్రారంభించిన మంత్రి,అలా నడుపుకుంటూ గృహలక్ష్మి లబ్దిదారుల ఇంటి వెళ్ళి శంకుస్థాపన చేశారు.దీంతో అభిమాని ఆనందానికి అంతలేకుండా పోయింది.తన అభిమాని కోరిక తీరవడం కోసం సాధారణ మనిషిలా ఆటో నడపడం పట్ల ప్రజలు కూడా సంబ్రమాశ్చర్యాలకు గురయ్యారు.



ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి ఎమ్మెల్యే చేయూత పట్ల హర్షం

నవతెలంగాణ-నూతనకల్

నీట్ ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన నిరుపేద విద్యార్థినికి తుంగతుర్తి శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్ చేయూతగా రూ.25వేల ఆర్థికసాయం చేయడం పట్ల పలువురు హర్షం ఆదివారం వ్యక్తం చేశారు. శనివారం మండలపరిధిలోని ఎర్రపాడు గ్రామానికి చెందిన మొండికత్తి ప్రవల్లిక ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించిన విద్యార్థినికి తిరుమలగిరి మండల కేంద్రంలో క్యాంపు కార్యాలయంలో ఆర్థికసాయం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు విద్యనభ్యసించి అనంతరం గురుకుల కళాశాల బైపీసీ విభాగంలో విద్యను ఆభ్యసించి అత్యంత పోటీ పరీక్షలో నీటిలో పొంది సీటు సాధించడం అభినందనీయమన్నారు.హర్షం వ్యక్తం చేసిన వారిలో జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి,మండల అధ్యక్షులు మున్న మల్లయ్య ఎర్రపహాడ్ ఎంపీటీసీ రజిత లింగరాజు లింగరాజుయాదవ్,అంజయ్య, అనిల్, మల్లయ్య తదితరులు ఉన్నారు.